ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 27, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు



ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కూల్చడమేనా

వెలుగుమట్ల బాధితులకు కేటీఆర్

# భరోసా..!

## అండగా ఉంటాం అధైర్య పడవద్దు...

ముగ్గురు మంత్రుల ప్రయోజనాల కోసమే ఇండ్లు కూల్చివేత

రానున్నది కేసీఆర్ ప్రభుత్వమే

ఇదే స్థలంలో ఇల్లు కట్టిస్తా

గృహప్రవేశాలు చేయిస్తా

మీకోసం అసెంబ్లీలో పోరాడుతా

వెలుగుమట్ల బాధితులను పరామర్శించిన కేటీఆర్

బాధితులతో నేరుగా మాట్లాడి..

పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన కేటీఆర్

2 లో

ప్రభాతవార్త ప్రతినిధి ఖమ్మం : ఖమ్మం జిల్లాలోని వెలుగుమట్ల భూ నిర్వాసితులకు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు భాసటగా నిలిచారు.. తమ పార్టీ బాధితులకు అండగా ఉంటుందని, ఎవరు అధైర్య పడవద్దు అని భరోసా కల్పించారు కాంగ్రెస్ ప్రభుత్వం పేదలపై చేస్తున్న అరాచకాన్ని అడ్డుకునేందుకు బీఆర్ఎస్ ముందుం టుందని ధైర్యం కల్పించారు. అందరు ఐక్యమత్యంగా ఉండాలని బాధితులకు సూచించారు. మూడు రోజుల క్రితం ఖమ్మం జిల్లాలోని వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలో గల సర్వేనెంబర్ 147,, 148,149 నెంబర్ల లో గల 62.7 ఎకరాల భూదాన్ భూముల్లో 10 సంవత్సరాల క్రితం సుమారు 600 మంది పేద ప్రజలు నిర్మించుకున్న ఇండ్లను రెవిన్యూ,పోలీస్ అధికారులు కూల్చివేసిన ఘటన తెలిసిన విషయం విధితమే. ఈ భూనిర్వాసితులను పరామర్శించేందుకు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్,ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు గురువారం మధ్యాహ్నం హైదరాబాదు నుండి నేరుగా ఖమ్మం చేరుకున్నారు. ఆయనతోపాటు మాజీ మంత్రి, ఖమ్మం మాజీ ఎమ్మెల్యే అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్, ఎమ్మెల్సీ రాజు,తదితరులు హైదరాబాదు నుండి ఖమ్మం వచ్చారు.



## పెదవాగుని బతికించండి ?

# ఎంఎల్ఎ గారూ..

మీరిచ్చిన మాట నిలబెట్టుకోండి

వేలాది కుటుంబాలకు అన్నంపెట్టండి

రింగ్‌బండ్ వల్ల రూ.3కోట్లు దండగ

ఇది రైతులు చేస్తున్న ఆరోపణ

ఒక్కపైసా విదల్చని ఆంధ్రా

విభజన చట్టపు వంతులతో తెలంగాణా

ఎపి ఇవ్వకున్నా బాగుచేస్తామన్న ఇరిగేషన్ మాట నెరవేరలేదు

అక్కరకు రాని జాతీయ ఎస్‌టి కమీషన్ శ్రమ

పోలవరం ముంపు వంకతో చేతులెత్తేసిన పొరుగు పాలకులు

ఇక ఆశలన్నీ మంత్రి తుమ్మలపైనే

2 లో

అశ్వారావుపేట/ప్రభాతవార్త : వేలాది రైతు కుటుం బాలను బతికించిన "పెదవాగు ప్రాజెక్ట్" గోదాట్లో కలిసి ఈ జూలై వస్తే రెండేళ్లు పూర్తవుతుంది. 2024 జూలై 18 తెల్లారి 19 వతేదీవచ్చేసరికి, దివంగత ముఖ్య మంత్రి జలగం వెంగళరావు పుణ్యం కట్టుకుని కట్టించిన ఈ కల్పతరువు వరదపాలైంది. దీని బాగుచేత ఈరోజుకి జరగలేదు. ఇటు తెలంగాణా అటు ఆంధ్రా ఈ రెండు రాష్ట్రాలు., ఎవరికివారు వంతులు వేసుకుంటూ కాలాన్ని సాగదీశారు. ఇకపై ఈ రిజర్వాయర్ తిరిగి రైతు చేతికి అందుతుందనే నమ్మకం పూర్తిగా పోయింది. దుర్ఘటన జరిగిన తొలినాళ్లలో నీటిపారుదల శాఖ నానా హంగామా చేసింది. ఇంకేముందీ.,ఇందుకు బాధ్యులైనవారిపై చర్యలు తీసుకుంటామంటూ పదే పదే ప్రకటనలిస్తూ.,ప్రజల ఆలోచనల్ని తాత్కాలికంగా మళ్ళించేందుకు తంటాలు పడ్డారు. చివరికి ఆయకట్టుకి మొండిచేయి చూపించారంతా. ఒకవేళ ఎవరినైనా బాధ్యుల్ని చేసి సస్పెండ్ చేస్తే మాత్రం ఆ అధికారులేంచేస్తారు.

# భ్రష్టుపట్టిస్తున్నారు...




సమయపాలన మాయం..ప్రజల నమ్మకానికి గాయం

ఫీల్డ్ పేరుతో ఫీలవుతున్న సామాన్యుడు

సంతకం పెడతారు.. సీటు ఖాళీ పెడతారు!

అప్‌అండ్‌డౌన్ అధికారుల డౌన్ సర్వీస్

పెండింగ్ ఫైళ్ల పర్వతం.. బాధల బారిన ప్రజలు

బయోమెట్రిక్ దారి.. బాధ్యతకు చవితిచుక్క?

ఐదు కాకముందే ఆఫీస్‌కి తాళం.. ప్రజల పనులకు మంగళం

హెచ్ఆర్ అలవెన్స్ జేబులోకీ .. జవాబుదారీతనం గాలిలోకీ

2లో

ఇల్లందు, (ప్రభాతవార్త): ప్రభుత్వ ఉద్యోగం అంటే బాధ్యత. కానీ ఇల్లందు మండలంలోని అనేక శాఖల్లో అది ఇప్పుడు సౌకర్యంగా మారిందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. సమయపాలన పాటించాల్సిన అధికారులు, ఉపాధ్యాయులు ఉదయం 10:30కి కార్యాలయాల్లో ఉండాల్సి ఉండగా.. 11 దాటినా కుర్చీలు ఖాళీగానే కనిపిస్తున్నాయంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# సినీ ఫక్కీలో గంజాయి తరలింపు...



అడ్డుకట్ట వేసిన పోలీసులు..

రూ.2.5 కోట్ల విలువైన గంజాయి స్వాధీనం...

వెల్లడించిన జిల్లా ఎస్పీ

కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: విశ్వసనీయ సమాచారం మేరకు చుంచుపల్లి పోలీసులు, సీసీఎస్ పోలీసులు చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక ద్విచక్ర వాహనాన్ని, ఒక లారీని ఆపి తనిఖీలు చేపట్టడం జరిగింది. ఆర్జే 09 జీడీ 0686 నంబరు గల ఒక లారీ కొత్తగూడెం నుండి ఖమ్మం వైపుగా వెళుతుండగా కంటైనర్ ను తనిఖీ చేయగా కొబ్బరి పీచు బండిల్స్ మధ్యలో కవర్ చేసి 16 బ్యాగుల్లో 408.185 కేజీల నిషేదిత గంజాయిని అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు తేలింది. దీని విలువ సుమారుగా రెండు కోట్ల ఐదు లక్షల రూపాయలు ఉంటుంది.

2లో

### వెలుగుమట్ల బాధితులకు

# కేటీఆర్ భరోసా....!

మొదటిపేజీ తరువాయి

వారు నేరుగా ఖమ్మం నగర శివారులోని వెలుగుమట్ల భూదాన్ భూముల వద్దకు చేరుకొని అధికారులు కూల్చివేసిన ఇండ్లను పరిశీలించారు. బాధితులతో నేరుగా మాట్లాడారు..ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు, మహిళలు,యువకులు, కేటీఆర్ కు తమ గోడును చెప్పుకున్నారు.10 సంవత్సరాల క్రితం భూదాన్ బోర్డు తమకు పట్టాలు ఇచ్చిందని,ఆధైర్యంతోనే ఇండ్ల నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. ఎలాంటి నోటీసులు లేకుండా వేలాది మంది పోలీసుల నడుమ జెసిబి లు తో బలవంతంగా తమ ఇండ్లను కూల్చివేశారని కన్నీరు మున్నీరయ్యారు. కట్టుబట్టలతో బలవంతంగా తమను కాళీ చేయించారని, కనీసం ప్రత్యామ్నాయ చర్యలు చూపెట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 10 సంవత్సరాల నుండి రాని అధికారులు ఈ రోజున వచ్చి కాళీ చేయమని బెదిరించడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. పిల్లలు పరీక్షలు రాస్తున్నారని ఉన్నట్టుండి ఇప్పుడు ఎక్కడికి వెళ్లాలని అన్నారు. కావాలనే మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల ప్రోత్బలంతోనే తమను ఖాళీ చేయించారని,తాము దిక్కు లేని వారి మయామని కేటీఆర్ కు తమ గోడును చెప్పుకున్నారు.తమ దగ్గర ఉన్న పట్టాలను, ఇంటి పన్ను రసీదులను, కరెంటు బిల్లులను కేటీఆర్ కు చూపించారు..ఈ సందర్భంగా బాధితులను కేటీఆర్ ఓదార్చారు.అనంతరం కేటీఆర్ కింద కూర్చొని వారితో ముఖాముఖిగా మాట్లాడారు.ఆ తర్వాత ఖమ్మం నగరంలోని అంబేద్కర్ భవనంలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రానికి చేరుకొని కేంద్రంలోని బాధితులను పరామర్శించారు. వారితో మాట్లాడారు. ఆ తరువాత పువ్వాడ అజయ్ కుమార్ ఇంటికి వెళ్లి అక్కడ నుండి హైద్రాబాద్ కు వెళ్లారు.

#### ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కూల్చడమా ?

ఇందిరమ్మ రాజ్యం అంటే ఇల్లు కూల్చడమేనా అని బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వాన్ని నిలదీశారు. గురువారం వెలుగుమట్ల బాధితులను పరామర్శించిన అనంతరం ఖమ్మం నగరంలోని అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో, అంతకు ముందు వెలుగుమట్ల లోని నిర్వసితులతో ఆయన మాట్లాడారు.ఇల్లు కోల్పోయి దుఃఖంలో ఉన్న ప్రతి ఒక్కరు ధైర్యంగా,ఐకమత్యంగా ఉండాలని, తమ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎక్కడైతే ఇండ్లు కోల్పోయారో అక్కడే కొత్తగా ఇండ్లు నిర్మించి, గృహప్రవేశాలు చేయిస్తానని కేటీఆర్ హామీ ఇచ్చారు. రెండున్నర ఏండ్ల తర్వాత వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, ప్రతి ఒక్కరూ సంఘటితంగా ఉన్నప్పుడే తాము ఏ సహాయమైనా చేయగలుగుతానని తెలిపారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు భూములను లాక్కోవడం తప్ప ప్రజలకు మేలు చేసేది ఏమీ లేదని కేటీఆర్ పేర్కొన్నారు.కొంతమంది బడా బాబుల కోసం, రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం వెలుగుమట్ల భూదాన భూముల్లోని పేదలకు అన్యాయం చేశారని, లక్షల కొలది డబ్బులతో నిర్మించుకున్న ఇండ్లను నేలమట్టం చేశారని ధ్వజమెత్తారు. నిజంగా ప్రభుత్వం ఏ తప్పు చేయకపోతే జిల్లాకు చెందిన మంత్రులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు ఎందుకు ఇక్కడికి రాలేదని కేటీఆర్ ప్రశ్నించారు. కావాలనే పేద ప్రజలకు అన్యాయం చేసిన మంత్రులు ఖమ్మం ఆర్డీవో ని బదిలీ చేశారని, ఆ తప్పును అధికారి పై నెట్టివేసే ప్రయత్నం చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల ఇండ్లను కూల్చివేయడమే తప్ప మేలు చేసింది ఏమీ లేదన్నారు. హైడ్రా పేరుతో హైదరాబాదులో కూల్చివేయడం, ఖమ్మంలో పేద ప్రజలను ఇండ్లను నేలమట్టం చేయడంతో పాటు రాష్ట్రంలో అనేక చోట్ల ఇలాంటి ఘటనలే జరుగుతున్నాయని కేటీఆర్ అన్నారు. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయలేదని కేటీఆర్ అన్నారు. వెలుగుమట్ల బాధితులకు తాము అండగా ఉంటామని అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్తామని దానికి సంబంధించిన వ్యవహారాలన్నీ తమ పార్టీ చూసుకుంటుందని హామీ ఇచ్చారు.బాధితులు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టవద్దని కేటీఆర్ అన్నారు. మీ తరఫున బిఆర్ఎస్ లీగల్ టీం పని చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో బాధితుల పక్షాన కలిసి వచ్చే పార్టీలతో కలిసి పని చేస్తామన్నారు.తాము ఓట్ల కోసం రాలేదని, ఇప్పుడు ఎలాంటి ఓట్లు లేవని అయినప్పటికీ ప్రజల పక్షాన నిలబడటమే తమ ధ్యేయమని కేటీఆర్ భరోసా కల్పించారు.బాధితులు ఉండటానికి, తినటానికి తాము ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎవరి ప్రయోజనాల కోసమైతే వెలుగుమట్ల భూములను ఖాళీ చేయించారో వారి పేర్లను త్వరలో వెల్లడిస్తామని కేటీఆర్ తెలిపారు.భూదాన్ భూములు అంటేనే పేదలకు దానం చేశావని, వ్యవసాయానికి గాని, నివసించడానికి గాని ఇచ్చే భూములని కేటీఆర్ అన్నారు. 1950 దశకంలో కొంతమంది మహానుభావులు పేదల గురించి ఆలోచించి ఈ బూ ములను ఏర్పాటు చేశారని కేటీఆర్ తెలిపారు. ఈ భూములు చుట్టూ ఎవరి భూములు ఉన్నాయో,ఎవరి ప్రయోజనాలు దాగి ఉన్నాయో రాష్ట్ర ప్రజలకు తెలుసునని కేటీఆర్ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మీ పక్కనే నూతనంగా కలెక్టరేట్ నిర్మించిన కేసీఆర్ ఇక్కడ సభ పెట్టినా పేద ప్రజల జోలికి రాలేదని,వారి ఇండ్లను కూల్చే ప్రయత్నం తాము చేయలేదని తెలిపారు. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ కి చెందిన ముగ్గురు మంత్రులు తమ స్వార్థ స్వప్రయోజనాల కోసం పేదలకు అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కెసిఆర్ చెప్పిన విధంగా ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించి గృహప్రవేశాలు చేస్తామని, ఇదే స్థలంలో మీకు పట్టాలిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు.కానీ మీ మధ్యన చిచ్చుపెట్టేలా మంత్రులు వ్యవహరిస్తారని,మీలో చీలికలు తేవడానికి ప్రయత్నాలు చేస్తారని వాటికి లొంగకుండా మీరందరూ ఐకమత్యంగా,సంఘటితంగా ఉండాలని కేసీఆర్ సూచించారు.మీలో కొంతమందికి డబల్ బెడ్రూమ్ ఇల్లు ఇస్తామని,ఇండ్ల పట్టాలు ఇస్తామని ఆశ చూపించి సంతకాలు పెట్టించుకుంటారని, వాటి వలన మీకు నష్టం తప్ప లాభం జరగదు అన్నారు. తెలుగుమట్ల భూ నిర్వాసితుల సమస్యలపై శాసనసభలో, శాసనమండలిలో చర్చించి మీ పక్షాన పోరాడుతానని కేటీఆర్ బాధితులకు హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో కేటీఆర్ తో పాటు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, బి ఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, ఎమ్మెల్సీ,ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు తాత మధు,మాజీ ఎమ్మెల్యే బి ఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, మెచ్చా నాగేశ్వరరావు, చంద్రావతి నాయకులు దిండిగల రాజేందర్,పగడాల నాగరాజు సీనియర్ నాయకులు బచ్చు విజయకుమార్, ఆర్ జె సి కృష్ణ, బిచ్చల తిరుమలరావు, మేకల సుగుణ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, పలువురు కార్పొరేటర్లు,నాయకులు వివిధ మండలాల అధ్యక్షులు, పాల్గొన్నారు

## సమయపాలన మాయం..
# ప్రజల నమ్మకానికి గాయం

మొదటిపేజీ తరువాయి

#### స్థానికంగా ఉండరు.. ప్రజలకు అందుబాటులో ఉండరు! :

నిబంధనల ప్రకారం హెడ్ క్వార్టర్స్‌లో నివాసం ఉండాల్సిన అధికారులు ఖమ్మం, వరంగల్, కొత్తగూడెం వంటి నగరాల నుంచి అప్‌అండ్‌డౌన్ చేస్తూ కార్యాలయ సమయాన్ని రోడ్లపైనే గడుపుతున్నారు.




ఉదయం ఆలస్యంగా వచ్చి, సాయంత్రం 5 గంటలు కాకముందే హడావుడిగా తాళాలు వేసి వెళ్లిపోతున్న దృశ్యాలు సాధారణమైపోయాయి

#### ఫీల్డ్ విజిట్.. బాధ్యతకు బదులు సాకు! :

సామాన్యుడు వందల రూపాయలు ఖర్చు చేసి కార్యాలయానికి వస్తే వినిపించే సమాధానం ఒక్కటే "సారు ఫీల్డ్‌కి వెళ్లారు." నిబంధనల ప్రకారం ముందుగా రిజిస్టర్‌లో సంతకం చేసి, అర్జీలను పరిశీలించి, అవసరమైతేనే క్షేత్రస్థాయికి వెళ్లాలి. కానీ ఇక్కడ "ఫీల్డ్" అనేది బాధ్యత నుంచి తప్పించుకునే బ్రహ్మాస్త్రంగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

#### 17 ప్రధాన శాఖల్లో గైర్హాజరు

హాట్ టాపిక్ ప్రజలతో నేరుగా సంబంధం ఉన్న రెవిన్యూ, ఎంపీడీఓ, మున్సిపల్, సబ్ రిజిస్ట్రార్, లేబర్, వెల్ఫేర్ తదితర 17 కీలక శాఖల్లో అధికారుల గైర్హాజరు కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని స్థానికులు చెబుతున్నారు. ఖి తీ, ఇరిగేషన్, వ్యవసాయ శాఖలూ ఇందుకు మినహాయింపు కావడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కార్యాలయంలో ఉన్న కొద్దిసేపు కూడా సామాన్యుడి గోడు వినకుండా పైరవీకారులతోనే కాలక్షేపం చేస్తున్నారన్నది బహిరంగ రహస్యం అంటున్నారు.

#### విద్యార్థుల భవిష్యత్తుపై మబ్బులు

ఉపాధ్యాయులు కూడా ఇదే బాట పట్టడంతో ప్రభుత్వ పాఠశాలల్లో బోధన వ్యవస్థ దెబ్బతింటోందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమయానికి రాని గురువులు, మధ్యలో వెళ్లిపోయే పరిస్థితులు విద్యార్థుల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయంటున్నారు.

#### హెచ్ఆర్ అలవెన్స్ తీసుకుంటారు.. న్యాయం చేయరు!

ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసే అధికారులకు ప్రభుత్వం హెచ్ఆర్ అలవెన్స్ అందిస్తోంది. కానీ స్థానికంగా ఉండకుండా, కేవలం అలవెన్స్ తీసుకుంటూ విధులకు నిర్లక్ష్యం చూపడం సమంజసం కాదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. "వేలాది రూపాయల జీతం సమయానికి వస్తుంది.. కానీ అధికారులు ఎందుకు సమయానికి రారు?" అన్నది ప్రజల ప్రశ్న.

#### ఏజెంట్ల రాజ్యం?

కొంతమంది అధికారులు(వెలుగునిచ్చే భానుడు) తమ ఏజెంట్ల ద్వారా నెట్ సెంటర్లు, మొబైల్ షాపులు, చెట్టు కింద డబ్బులు వసూలు చేసి సంతకాలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

#### బయోమెట్రిక్‌తోనే పరిష్కారమా?

సమస్యకు శాశ్వత పరిష్కారంగా అన్ని శాఖల్లో బయోమెట్రిక్, ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ విధానం అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. సమయానికి హాజరు, ప్రజలకు అందుబాటు ఈ రెండింటినీ కచ్చితంగా అమలు చేస్తేనే ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందంటున్నారు

#### బాధ్యత మరచిన ఉద్యోగి – సమాజానికి శాపం

ప్రజల సేవలో తరించని పదవి – వ్యర్థమైన భారము"ప్రజాస్వామ్యంలో అధికారుల నిర్లక్ష్యం ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమయపాలన, జవాబుదారీతనంపై కఠిన చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది.

# సినీ ఫక్కీలో గంజాయి తరలింపు...

### అడ్డుకట్ట వేసిన పోలీసులు...

### రూ.2.5 కోట్ల విలువైన గంజాయి స్వాధీనం...

### వెల్లడించిన జిల్లా ఎస్పీ

**కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** విశ్వసనీయ సమాచారం మేరకు చుంచుపల్లి పోలీసులు, సీసీఎస్ పోలీసులు చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక ద్విచక్ర వాహనాన్ని, ఒక లారీని ఆపి తనిఖీలు చేపట్టడం జరిగింది. ఆర్జె 09 జీడీ 0686 నంబరు గల ఒక లారీ కొత్తగూడెం నుండి ఖమ్మం వైపుగా వెళుతుండగా కంటైనర్ ను తనిఖీ చేయగా కొబ్బరి పీచు బండిల్స్ మద్యలో కవర్ చేసి 16 బ్యాగుల్లో 408.185 కేజీల నిషేదిత గంజాయిని అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు తేలింది. దీని విలువ సుమారుగా రెండు కోట్ల ఐదు లక్షల రూపాయలు ఉంటుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వివరాలు వెల్లడించారు. పట్టుబడిన నలుగురు వ్యక్తులను విచారించగా చింతూరు నుండి 20 కేఎం దూరంలో అటవీ ప్రాంతంలోగంజాయిని కొబ్బరి పీచు బండిల్స్ వీంధ్యలో లోడ్ చేసుకుని ఇట్టి గంజాయిని కొనుగోలు చేసి కంటైనర్లో గంజాయిని అక్రమంగా తరలిస్తుండగా చుంచుపల్లి పోలీసులు పట్టుకోవడం జరిగింది. తదుపరి విచారణలో ఇట్టి గంజాయిని కొనుగోలు చేసిన, అమ్మిన వ్యక్తులపై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుంది. అరెస్ట్ అయినా వారిలో మహా రాష్ట్ర బీడ్ జిల్లా, గెవ్రాయి మండలం బెల్గావ్ గ్రామానికి చెందిన సూర్య వంశీ సంతోష్, ఉత్తరప్రదేశ్రాష్ట్రం (కంటైనర్ డ్రైవర్) సంభాల్టిల్లా, షాబాజ్పుర్కలాన్,పాక్బారా మాన్సూర్పూర్మాఫీ గ్రామానికి చెందిన మహమ్మద్ ఉమర్, దేబ్రత చక్రబర్తి (కలిమెల మండలం, మల్కాన్గిరి జిల్లా, (గంజాయిని రవాణా చేయడంలో సహకరిస్తున్న వ్యక్తి), నరత్తం రాయ్ (మన్యంకొండ గ్రామం,మోటు మండలం, మల్కాన్ గిరి జిల్లా ఒరిస్సా రాష్ట్రం. (గంజాయిని రావాణ చేయడంలో సహకరిస్తున్న వ్యక్తి) లు ఉన్నారు. వీరి వద్ద నుంచి 80 పాకెట్లలో ఉన్న 408.185 కేజలు, విలువ సుమారుగా రూ .2,04,09,250 ఉంటుందన్నారు. 2025 జనవరి నుండి ఇప్పటివరకు సుమారుగా 84 కేసులలో 33 కోట్ల 44 లక్షల రూపాయల విలువ గల 6688 కిలోల గంజాయిని జిల్లా పోలీసు లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అంతేకాకుండా గంజాయి కేసులతో సంబంధం ఉన్న ముగ్గురు వ్యక్తులపై పీడియాక్టులను నమోదు చేసి జైలుకు తరలించడం జరిగిందన్నారు. మరో ముగ్గురికి సంబంధించిన ఆస్తులను కూడా జప్తు చేయడం జరిగిందని తెలిపారు. మరికొంతమందిపై పీడీ యాక్ట్ నమోదు చేసేందుకు పోలీసులు జాబితాను సిద్ధం చేస్తున్నారని తెలిపారు. ఈ గంజాయిని పట్టుకోవడంలో కృషి చేసిన కొత్తగూడెం సీసీఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు, సిబ్బంది, చుంచుపల్లి ఎస్సైలు రవికుమార్, ఉమ, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్‌గా అంకిత్ పదవీ బాధ్యతలు స్వీకరణ

**కొత్తగూడెం, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా కలెక్టర్‌గా అంకిత్ గురువారం సాయంత్రం 06:19 గంటలకు ఐడీఓసి కార్యాలయంలోని తన ఛాంబర్‌లో తొలి సంతకం చేసి అధికారికంగా పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ సదర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సిఎండి జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. వేణుగోపాల్ నూతన కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది హాజరై నూతన కలెక్టర్‌కు అభినందనలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అధికారుల పరిచయ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జితేష్ వి. పాటిల్ జిల్లా అధికారులను నూతన కలెక్టర్‌కు పరిచయం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా కలెక్టర్‌గా పని చేసే అవకాశం లభించడం తనకు గౌరవంగా మరియు సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు, లక్ష్యాల మేరకు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకత, ప్రజాహితం ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుని సమర్థవంతమైన పరిపాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ వేగవంతమైన సేవలందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పడం వంటి అంశాల్లో సమగ్రంగా ముందుకు సాగాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్‌కు భద్రాచలం పండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం భక్తి వాతావరణంలో జరిగింది. జిల్లాకు తొలిసారిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్, ఐఏఎస్‌ను ఇల్లందు క్రాస్ రోడ్‌లో గల సింగరేణి గెస్ట్ హౌస్ వద్ద కొత్తగూడెం ఆర్డీవో మధు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఐడీఓసి కార్యాలయానికి చేరుకుని అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మిత్రులు ఆర్థిక సహాయం



**కారేపల్లి, ఫిబ్రవరి 26: ప్రభాతవార్త**

మండల పరిధిలోని దుబ్బతండా గ్రామానికి చెందిన భూక్య శ్రీనివాసరావు ఇటీవల గుండెపోటుతో అకాల మృతి చెందాడు. కూలి పని చేసుకుని జీవించే శ్రీనివాసరావుకు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. దుబ్బతండా గ్రామంలో గురువారం శ్రీనివాసరావు సంతాప సభను కుటుంబ సభ్యులు నిర్వహించారు. శ్రీనివాసరావు తో పాటు కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కలిసి విద్యను అభ్యసించిన మిత్రులు బానోత్ బాబూ రూ. 5000, బానోత్ కుమార్ రూ. 1500లతో పాటు మిగతా మిత్రులు తమకు తోచినంత ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. అంతకుముందు శ్రీనివాసరావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు శివాజీ, భావుసింగ్ వీరన్న, కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రతి భ

**కారేపల్ల ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**




తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రతిభకనబరిచారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కె.సుజాత, ఎం.అక్షిత, బి.కరుణ ఈ నెల 22, 23వ తేదీలలో తమిళనాడులోని చెన్నై జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జాతీయస్థాయిలో నిర్వహించిన అశ్విత ఖేలో ఇండియా రబ్బీ లీగ్ పోటీలలో కాంస్య పతకాన్ని సాధించారు. అదే విధంగా వీరు ప్రాతినిధ్య వహించిన జట్టుకు రూ.48 వేల ప్రోత్సాహక బహుమతిని కూడా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచి గురువారం కారేపల్లికి చేరుకున్న వారి ముగ్గురికి స్థానిక బస్టాండ్ సెంటర్లో మండల విద్యాశాఖ అధికారి జయరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ దారా సావిత్రి లతోపాటు పాఠశాల సిబ్బంది, తోటి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆ విద్యార్థులతో పాటు పీడీ జారే అనుష, పీఈటీ నాగేంద్రమ్మను సన్మానించారు.

## నేడే వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయ భూమి పూజ శంకుస్థాపన

**వైరా టౌన్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**



వైరా లోని శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం శాస్త్ర నగర్ నందు నూతనంగా కాలజ్ఞాన శాసనకర్త శ్రీ శ్రీ శ్రీ గోవింద మాంబ సమేత మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి వారి నూతన దేవాలయ శంకుస్థాపన కార్యక్రమం ఉదయం గం11.34 నిమిషాలకు ఉంటుందని స్వామివారి ఆలయ ట్రస్టు నిర్మాణ కమిటీ తెలియజేసింది చాంద్రమానైన శ్రీ విశ్వాస నామ సంవత్సర పాల్గొనమాసం ఏకాదశి శుక్రవారం రోజున దేవాలయ శంకుస్థాపన శ్రీ విశ్వధర్మక్షేత్ర వ్యవస్థాపకులు గాయత్రి ఉపాసకులు బ్రహ్మశ్రీ వెల్లటూరి ప్రసాదాచారి ప్రతిష్టాచార్య చేతుల మీదుగా ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ రంగు పాపాచార్యులు ఆధ్వర్యంలో ఈ దేవాలయ భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందని తెలిపారు భక్తులు యావన్మంది అధిక సంఖ్యలో పాల్గొని కలియుగ అవతార ప్రత్యక్ష దైవం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి అనుగ్రహ పాత్రిలై తరించవలసిందిగా కమిటీ తెలియజేసింది పీటల మీద కూర్చునే కమిటీని సంప్రదించవలసినదిగా తెలిపారు పూజా కార్యక్రమాలు ఉదయం 7:30 నుండి ప్రారంభం అవుతాయని వారు తెలిపారు. పీటల మీద కూర్చుంటే భక్తులు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు, 9032274266. 9848707421.9866229575 సంప్రదించవలసిందిగా ఆలయ నిర్మాణ కమిటీ ఉపాధ్యక్షులు బ్రహ్మశ్రీ చింతోజు నాగేశ్వరరావుతెలియచేశారు.

## వైరా మున్సిపల్ చైర్మన్‌ను సన్మానించిన దూపాటి



**తల్లాడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

ఇటీవల వైరా మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన కాపా చంద్రకళను వైరా మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ దుపాటి భద్రరాజు, తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు ఎక్కిరాల సుదర్శన్ సన్మానించారు. గురువారం మున్సిపల్ కార్యాలయానికి వెళ్ళి ఆమెకు శుభాకాంక్షలు కూడా అందజేశారు.

## పురుగుమందు సేవించి చికిత్స పొందుతూ మహిళ మృతి

**దుమ్ముగూడెం . ప్రభాతవార్త**

దుమ్ముగూడెం మండల పరిధిలోని చత్తీస్గడ్ సరిహద్దు గ్రామమైన గద్దమడుగు గ్రామానికి చెందిన కారం దేవమ్మ (30) అనే మహిళ పురుగుమందు సేవించి చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది మృతురాలు దేవమ్మకు ముగ్గురు పిల్లలు ఉన్నారు మద్యానికి బానిసై పిల్లలను సరిగా పట్టించుకోకపోవడంపై భర్త ఇరమయ్య మందలించాడు దీంతో ఈ నెల 23వ తేదీన భర్త ఇంట్లో లేని సమయంలో పురుగుమందు సేవించింది అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను బంధువులు భద్రాచలం ఏరియా ఆసుపత్రికి చికిత్సల నిమిత్తం తరలించారు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది మృతురాలి సోదరి దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## నిబంధనల ఉల్లంఘనతో రోడ్డు ప్రమాదాలు



**కారేపల్లి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

రోడ్డు నిబంధనలు వాహనదారులు ఉల్లంఘించడంతోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్డు నిబంధనలు పాటిస్తూ.. సురక్షితమైన ప్రయాణం సాగించాలి కారేపల్లి ఎస్ఐ బి గోపి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలో భాగంగా పోలీస్ శాఖ నిర్వహిస్తున్న రెండోవ విడత అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి పర్యవేక్షణలో గురువారం నిర్వహించి ఆటో డ్రైవర్లకు, వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. అతివేగం.. మద్యం మత్తు.. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీంతో రహదారులు నెత్తురోడుతుండగా విలువైన ప్రాణాలు కోల్పోయి, బాధిత కుటుంబాల్లో విషాదం అలుముకుంటోందని అన్నారు. రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై పోలీస్ శాఖ జిల్లాలో దృష్టి సారించిందని పేర్కొన్నారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల ఒక్కరి బాధ్యత కాదని, సమాజం మొత్తంగా ముందుకు వస్తేనే ప్రమాదాలను తగ్గించగలమని అన్నారు. ‘అరైవ్ అలైవ్’ ఒక ఉద్యమంగా మారాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక అవగాహన కార్యక్రమంగా కాకుండా, ప్రజా ఉద్యమంగా మార్చాలన్నదే పోలీస్ శాఖ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ఇతరులను కూడా ప్రోత్సహిస్తేనే నిజమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు.

## నేరాలు-దారుణాలు



## అన్నారుగూడెంలో షిరిడి సాయిబాబా 18వ వార్షికోత్సవ ఉత్సవాలు

**తల్లాడ ప్రభాతవార్త**



మండలంలోని అన్నారు లోని షిరిడి సాయిబాబా 18వ వార్షికోత్సవ కార్యక్రమాలు మూడు రోజుల పాటు ఆలయ కమిటీ వారు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉదయం 5 గంటల నుండి హారతి పలు కార్యక్రమాలు పూజలు మధ్యాహ్నం అన్నదానం ఒంటి గంటకు సాయంత్రం 9 గంటలకు స్వామివారికి హారతి ఇస్తూ భక్తులను పూజా కార్యక్రమంల్లో పాల్గొన్న భక్తులు భజనలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా కార్యకర్తలు తుమ్మలపల్లి రమేష్. పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి



**తల్లాడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

బంగారు తల్లి ఫౌండేషన్ ద్వారా విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంపిడిఓ శ్రీధర్ రాజు కోరారు. గురువారం మండల పరిధిలోని కుర్నవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్‌పై బంగారు తల్లి ఫౌండేషన్‌తో పాటు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సహకారంతో మోటివేటర్ సురేంద్ర భవిష్యత్తులో విద్యార్థులు ఎంచుకునే కెరియర్‌పై పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించడం ద్వారా గుర్తింపు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏసి హెచ్ఎం. టి.పుల్లయ్య, కోటేశ్వరరావు, రామాచారి, ఇంద్రాణి, లీలావతి, నాగేశ్వరరావు, సిఆర్పి రామకృష్ణ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకయ్యను పరామర్శించిన వెంకట్రామిరెడ్డి

**తల్లాడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ గృహ నిర్మాణ శాఖ ఏఈ జి. వెంకయ్యను గృహ నిర్మాణ శాఖ ఏఈ, వర్క్ ఇన్స్పెక్టర్ల సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఒగ్గుల వెంకట్రామిరెడ్డి పరామర్శించారు. ఇటీవల వెంకయ్య సహచరితో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వాహనం ఢీకొని కాలు విరగడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా గురువారం ఆసుపత్రికి వెళ్ళి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ వైద్యులను అడిగి సమాచారం తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఘనంగా సెయింట్ పాల్స్ పది విద్యార్థుల వీడ్కోలు

**భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :**
పట్టణంలోని సెయింట్ పాల్స్ పాఠశాల ఆవరణలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎస్ఐ వి.సతీష్, శ్యామ్‌ప్రసాద్, పాఠశాల డైరెక్టర్,రాధా హాస్పటల్ (సంతాన సాఫల్యా నిపుణురాలు) డాక్టర్ అలీనా శాంతిలు గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనాటి ప్రతి విద్యార్థి లక్ష్యసాధనకై నిరంతరం కృషి చేయాలని సందేశం ఇచ్చారు. పాఠశాల అందిస్తున్న విద్యను ప్రతి విద్యార్థి తన ప్రతిభ పాఠవాలతో విద్యనభ్యసించి వారి భవిష్యత్తు లక్ష్యాలను చేరుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు ప్రతిష్ట తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ప్రధానోపాధ్యాయురాలు డా.కే.అబ్రహం, డా.కే.రాధా మంజరిలను అభినందించారు.






## మేవా కమిటీ ఆర్థిక సహాయం

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** సారపాక గ్రామానికి చెందిన ముస్లిం ఎంపవర్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్(మేవా) వెల్ఫేర్ సొసైటీ. ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని నిరుపదులకు ఆర్థిక సహాయం అందజేశారు బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామానికి పాత్రికేయులు వెంకట్ రెడ్డి మంచానికే పరిమితం జర్నలిస్టు వెంకట రెడ్డి రోడ్డు ప్రమాదం కారణంగా మంచానికి పరిమితమయ్యారు. దివ్యాంగుడు కావడంతో ఏ పని చేసుకోలేని పరిస్థితి దీనికి తోడు ప్రతి నెల ఫిజియోథెరపీకి వేల రూపాయలు ఖర్చు అవుతున్నాయని విషయం తెలుసుకున్న మేవా కమిటీ సభ్యులు తమ శక్తి మేరకు 6000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. వైద్యానికి ఇప్పటికీ లక్షల రూపాయల ఖర్చు చేశారని తెలిసి ఈ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మా మేవా కమిటీ తరఫున చిన్న సహాయం చేశామని వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేవా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముస్తఫా. షేక్ జహీర్ పాష కార్యవర్గ సభ్యులు అక్బర్. సోహెల్ పాషా.హాఫీజ్. సైదుద్దీన్ పాల్గొన్నారు.



## నరసాపురం పాఠశాల కీర్తి ప్రతిష్టలు పెంచాలి

**- శ్రీరామ్ చిట్స్ అవార్డులను పాఠశాల విద్యార్థులు కైవసం చేసుకోవాలి**

**- పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు**




**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** రానున్న పదవ తరగతి ఫలితాలలో సూది రెడ్డి నాగిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నరసాపురం విద్యార్థులు మండల నియోజకవర్గ జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించి పాఠశాల కీర్తి ప్రతిష్టలను పెంచాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు విద్యార్థులకు పిలుపునిచ్చారుపదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం గురువారం పాఠశాల ఆవరణలో జరిగింది ఈ సందర్భంగా బెక్కంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అనుమతితో రాష్ట్రస్థాయిలో శ్రీరామ్ చిట్స్ ఇస్తున్న అవార్డ్స్ లో భాగంగా నియోజకవర్గ స్థాయిలో తమ పాఠశాల విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి నియోజకవర్గ స్థాయి అవార్డును సాధించాలని విద్యార్థులకు,తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించటానికి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు గురించి విద్యార్థులను సంసిద్ధం చేశామని తల్లిదండ్రులు కూడా విద్యార్థుల పట్ల ఇంటి వద్ద శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు పదవ తరగతి విద్యార్థులు పాఠశాలలో తమ గుర్తుగా విద్యార్థులందరికీ ఉపయోగపడే మైక్ సెట్ అందించారు పాఠశాలలో తాము చదువుకున్న తరుణంలో వారి అనుభవాలను ఉపాధ్యాయుల మధ్య పంచుకున్నారు అనంతరం విద్యార్థులందరూ సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులను అలరింప చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల మధ్యాహ్న భోజన నిర్వాహకులు అమ్మ ఆదర్శ కమిటీ స్వచ్ఛ మిత్రసేవకులు తదితరులు పాల్గొన్నారు





## గ్రామీణ వైద్యుల సహాయక సంఘం మహాసభను జయప్రదం చేయండి

**భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :**







ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈనెల 28న జరగబోయే గ్రామీణ వైద్యుల సహాయక సంఘం 25వ వార్షికోత్సవ మహాసభ ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బి.వి.రావు నేతృత్వంలో జరగనుందని, కావున ప్రతి ఒక్కరు కదలి రావాలని, సంఘం భద్రాద్రి జిల్లా ఉపాధ్యక్షులు, భద్రాచలం మండల అధ్యక్షులు, సత్యం కాట, భద్రాచలం మండలం కార్యదర్శి ఆర్, వెంకటేశ్వర్లు (వెంకట్), భద్రాద్రి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ టి.ఎన్.చారిలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. దశాబ్దాల నాటి నుండి వృత్తిని నమ్ముకొని బ్రతుకుతున్న గ్రామీణ వైద్యుల కోసం ప్రభుత్వాలు ఆలోచన చేయకపోవడం చాలా బాధాకరమని, కేవలం ఎన్నికలకు మాత్రమే వినియోగించుకుంటున్నారు తప్ప ఆ పట్టించుకోవడం లేదని వాపోయారు. ఈ వేదిక ద్వారా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారాలకు జరిగే పోరాటాల కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సభకు తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రాష్ట్ర రెవిన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర నాయకులు పాల్గొననున్నారని తెలియజేశారు.

## భాషా పండితుల, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను అప్గ్రేడ్ చేయాలి-టిపిటిఎఫ్

**భద్రాచలంక్రైం,ప్రభాతవార్త :**



గిరిజన సంక్షేమ శాఖలో ద్వితీయ శ్రేణి భాషా పండితులను, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను ఉన్నతీకరించాలని, గిరిజన సంక్షేమ పాఠశాలల, ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు ప్రభుత్వాన్ని గురువారం ఒక ప్రకటనలో కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా గిరిజన సంక్షేమ విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం వివక్షతను ప్రదర్శిస్తున్నాయని, సమస్యలపై ఎన్ని మార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ అధికారులు, ప్రభుత్వం పట్టించుకోకపోవడమే అందుకు నిదర్శనమని విద్యా శాఖలో మంజూరు చేసిన విధంగానే గిరిజన సంక్షేమ శాఖ భాషా పండితుల వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను అప్గ్రేట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఐటీడీఏ భద్రాచలం ఏపీవో జనరల్ డేవిడ్ రాజుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు జి.హరిలాల్, జె.రాంబాబు, రాష్ట్ర కౌన్సిలర్లు బి.ప్రసాదరావు, కె.మాధవరెడ్డి రాష్ట్ర అకాడమిక్ సెల్ సభ్యులు మునిగడప రామాచారి, గిరిజన ఉద్యోగుల సంఘం బాధ్యులు ఎం.ప్రతాప్ సింగ్, వివిధ మండలాల నాయకులు బి.ప్రకాష్ రావు, బి.రవి బి.వీరన్న, బి.సుందర్, మోహన్, భాస్కర్, సురేష్, కోటయ్య, వీరన్న రాంబాబు, సత్యనారాయణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. లు పాల్గొన్నారు.

## భద్రాద్రి దేవస్థానం పర్యవేక్షకుడిగా శ్రీనివాస్‌రెడ్డి

**భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు చెందిన కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఏ.శ్రీనివాస్‌రెడ్డి దేవస్థాన పర్యవేక్షకుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం దేవస్థానం కార్యనిర్వహణాధికారి కే.దామోదర్‌రావు నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగోన్నతి పొందిన శ్రీనివాసరెడ్డిని దేవస్థాన సహాయ కార్యనిర్వహణాధికారులు కే.శ్రావణ్‌కుమార్, భవాని రామకృష్ణలు అభినందించగా ... దేవస్థాన ఉద్యోగులు, ఉద్యోగేతరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ముక్కోటి నాడు ఎస్పీఎఫ్ సేవలు అమోఘం

**భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :**



ఇటీవల భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగిన వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్) పోలీసుల సేవలు అమోఘమని భద్రాద్రికొత్తగూడెం జిల్లా మాజీ కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ కితాబునిచ్చారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్ విధుల నుంచి బదిలీ అవ్వడంతో భద్రాచలం విచ్చేసి శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీఎఫ్ సిబ్బంది సేవలను ప్రశంసించారు. ఒక సమయం కేటాయించి సేవలందించిన వారికి ప్రశంసపత్రాలు అందజేయాలని నిర్ణయించామని, ఈ లోపే బదిలీ ఉత్తర్వులు వెలువడ్డాయని తెలియజేశారు.

## భద్రాద్రి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ 25వ శాఖ ప్రారంభం

ఖమ్మం ఫిబ్రవరి 26 ప్రభాత వార్త:



భద్రాద్రి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ సిద్ధిపేట లో గురువాళం నూతనంగా 25 వ శాఖాను బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా సిద్ధిపేట జిల్లా సహాకార అధికారి జి. వరలక్ష్మి స్ట్రాంగ్ రూమ్ ను ప్రారంభించారు. పట్టణ ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు నేతి కైలాసం ప్రతేక అతిథిగా పాల్గొన్నారు. పట్టణ ఇండియన్ మెడికల్ అపోసియోషన్ ఏంజెల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాండ్ డైలక్బర్లు మద్ది పిచ్చయ్య. రంగా, శ్రీనివాసరావు, దారా జీవన్ రామ్ ఏజీఎం నాగు శ్రీనివాసరావు, మేనేజర్ జగన్ మొహన్, నాగరాజు అమీమాన్ రాజు, రామారావు బ్యాంక్ సిబ్బంధి తదితీరులు పాల్గొన్నారు.

## బూర్గంపహాడ్ లో ఆధ్యాత్మిక శోభ

- శివాలయంలో ప్రతిష్టా మహోత్సవాలు
- నేడు ధ్వజస్తంభ పున ప్రతిష్ట కార్యక్రమం



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ గంగా పార్వతీ సమేత అగస్త్యేశ్వరస్వామి వారి దేవాలయం (శివాలయం) లో నూతన ధ్వజస్తంభం (జంట నాగేంద్ర),బలిపీఠం, శ్రీ లక్ష్మీ ృ గణపతి, బాలత్రిపుర సుందరి దేవతల ప్రతిష్టా మహోత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ త్రయాహ్నిక మహోత్సవాలు 25 నుండి 27 (నేటి) వరకు వైభవంగా నిర్వహించనున్నారు. ఫాల్గుణ మాస శుక్ల ఏకాదశి పర్వదినమైన ఫిబ్రవరి 27వ(నేడు) శుక్రవారం ఉదయం 11గంటల 34 నిమిషాలకు పునర్వసు నక్షత్ర యుక్త వృషభ లగ్న పుష్కరాశం సుముహూర్తంలో యంత్ర ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మహోత్సవాలలో భాగంగా రెండో రోజైన గురువారం ఉదయం 6గంటలకు యాగమండపం దేవతల అర్చనలు, హోమాలు కొనసాగాయి. ధ్వజస్థంభం, విగ్రహమూర్తులకు పంచామృతాధివాసం, జలాభిషేకం చేశారు. మహిళలచే సామూహిక కుంకుమార్చన భక్తి ఉత్సాహాల మధ్య జరిగింది. అనంతరం గ్రామోత్సవంగా విగ్రహమూర్తుల ఊరేగింపు నిర్వహించారు.

### - ప్రతిష్టాచార్యుల ఆధ్వర్యంలో

ఈ మహోత్సవాలను ఆదిశంకరా చార్య వేద ధర్మపీఠ వ్యవస్థాపకులు, సహస్రాధిక ప్రతిష్టాచార్యులు అందరంగా చార్యులు, వాస్తు జ్యోతిష్యాగమ పండితులు బ్రహ్మ శ్రీ పడకండ్ల వెంకటాచార్య గురుకుల్ హైదరాబాద్ శిష్యులు, పురోహిత బ్రహ్మ, సహస్ర శివలింగ ప్రతిష్టాచార్యులు బ్రహ్మశ్రీ కనసాని నూతనా చార్యులు( శైవాగము పండితులు) బూర్గంపహాడ్ వారి ప్రధాన ఆధ్వర్యంలో వాస్తు జ్యోతిష్య పురోహితులు అరిందల యశ్వంత్ శర్మ(శైవాగము పండితులు) పాల్వంచ పర్యవేక్షణలో నిర్వహించనున్నారు.

### - నేడు ప్రధాన ప్రతిష్ట.....

శుక్రవారం ఉదయం 6గంటలకు యాగ మండప దేవతల అర్చనలు, హోమాలు, అనంతరం 11:34గంటలకు ధ్వజస్థంభం, విగ్రహా మూర్తుల యంత్ర ప్రతిష్ఠ జరగనుంది.పూర్ణాహుంతి, శాంతి కళ్యాణంతో కార్యక్రమాలు ముగియనున్నాయి. మధ్యాహ్నం 1 గంటకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నారు.

### - దాతల సేవలు.....

ధ్వజస్థంభ దాతలుగా బొల్లు రమేష్, స్వరాజ్యం దంపతులు సేవలందిస్తున్నారు. దుద్దుకూరి నరేంద్ర, రాణి దంపతులు నేడు ఆలయ ఆవరణలో అన్న ప్రసాద వితరణ చేయనున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మహోత్సవాలకు గ్రామ ప్రజలు, భక్తులు భారీగా హాజరై ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందుతున్నారు.

## ముందస్తు జాగ్రత్తలతో ప్రమాదాల నివారణ

నేరేడుచర్ల ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



వాహన చోదకులు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలను నివారించ వచ్చని నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ అన్నారు, గురువారం సాయంత్రంఅరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా నేరేడుచర్ల లు హుజూర్ నగర్ మిర్యాలగూడ రహదారిపై వాహనాలు తనిఖీలు నిర్వహించి వాహనదారులకు స్థానిక ప్రజలకు రోడ్డు నియమాల పట్ల అవగాహన కల్పించారు.తప్పుడు మార్గంలో వాహనాలు నడపకూడదు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు.ప్రతి వాహనానికి అన్ని రకాల అనుమతి పత్రాలు కలిగి ఉండాలని లైసెన్స్ ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని సూచించారు.

## సైబర్ క్రైమ్ లో మరో ఆరుగురు నిందితుల అరెస్ట్...

- సంచలనం సృష్టించినరూ 549 కోట్ల సైబర్ క్రైమ్....

సత్తుపల్లి ఫిబ్రవరి 26 ప్రభాత వార్త :



సైబర్ క్రైమ్ కేసులో ప్రధాన సూత్రధారులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు పంపగా ఈ కేసులో మరో కొంతమంది పోలీసులుకు చిక్క కొండ పరారీలో ఉండటంతో గురువారం మరో ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. విదేశీ కరెన్సీని కోట్ల రూపాయలు కొల్లగొట్టిన సైబర్ క్రైమ్ ప్రధాన నిందితులైన పోట్రు ప్రవీణ్, పోట్రు మనోజ్ కళ్యాణ్, ఉడతనేని వికాస్ చౌదరి, లను పోలీసులు ఇప్పటికే అరెస్టు చేసి విచారణ చేయగా విచారణలో ఇస్తూపోయే విషయాలు వెలుగు చూశాయి. దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామానికి చెందిన అడపా రామ వెంకట చరణ్ చౌదరి ఎలియాస్ చరణ్ ఇచ్చిన ఫిర్యాదుతో వీరిపై స్టేషన్లో మరో కేసు నమోదు కాగా ఈ కేసులో మరి కొంతమంది నీ బాధ్యుల్ని చేస్తూ పోలీసులు కేసు నమోదు చేశారు. 2020 సంవత్సరంలో ఉడతనేని వికాస్ చౌదరి, భార్య బొప్పన నాగప్రియ లుహైదరాబాద్ కేంద్రంగా ఏర్పాటు చేసుకొని విదేశాల్లో ఉన్న కొందరితో సంబంధాలు పెట్టుకుని ఆన్లైన్ బెట్టింగులు, గేమింగ్లు, స్టాక్ మార్కెట్, వ్యాపారం తదితర చేస్తున్నామంటూ మోసాలకు పాల్పడి కోట్ల రూపాయలు కోల్లగొట్టి పోలీసులుకు చిక్కారు. ఈ సైబర్ క్రైమ్ రూ 549 కోట్ల రూపాయలు స్కాం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించగా, ప్రధాన నిందితులను పోలీసులు అరెస్టు చేసినప్పటికీ ఇంకా ఈ కేసు విచారణ జరుగుతూనే ఉంది. సత్తుపల్లి సీఐ తుమ్మలపల్లి శ్రీహరి గురువారం ఆరుగురు నిందితులను అరెస్టు చేసినట్లు పత్రికలకు వివరించారు. అరెస్టు అయిన వారిలో ఇస్లావత్ లక్ష్మీ ృ కళ్యాణ్, భూక్య తరుణ్, బిల్లా సాయి తరుణ్, సంగం ప్రవీణ్ కుమార్, అఖిల్ అబ్దుల్ (క్యాథలిక్ సిరియాల్ బ్యాంకు చంద్రుగొండ మేనేజర్) లను అరెస్టు చేసినట్లు చెప్పారు. 2023లో బ్రాంచ్ మేనేజర్ గా అఖిల్ అబ్దుల్ చంద్రుగొండ క్యాథలిక్ సిరియన్ బ్యాంక్ (సి ఎస్ బి) లో పనిచేసిన కాలంలో పైన తెలిపిన సైబర్ క్రైమ్ ప్రధాన నిందితుల ద్వారా లక్ష్మీ ృ కళ్యాణ్ స్నేహితుల నుండి ఓ పద్ధతి లేకుండా ఈ బ్యాంకులో అకౌంట్లప్రారంభించినందుకు గాను సి ఎస్ బి మేనేజర్ను కూడా అరెస్టు చేసినట్లు సీఐ శ్రీహరి తెలిపారు . ఇంకా ఈ సైబర్ క్రైమ్ విచారణ కొనసాగుతున్నట్లుగా పోలీసులు పేర్కొంటున్నారు.

## సినీ ఫక్కీలో గంజాయి తరలింపు...

- అడ్డుకట్ట వేసిన పోలీసులు...
- రూ.2.5 కోట్ల విలువైన గంజాయి స్వాధీనం...
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ

కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:



విశ్వసనీయ సమాచారం మేరకు చుంచుపల్లి పోలీసులు, సీసీఎస్ పోలీసులు చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక ద్విచక్ర వాహనాన్ని, ఒక లారీని ఆపి తనిఖీలు చేపట్టడం జరిగింది. ఆర్జే 09 జీడీ 0686 నంబరు గల ఒక లారీ కొత్తగూడెం నుండి ఖమ్మం వైపుగా వెళుతుండగా కంటైనర్ ను తనిఖీ చేయగా కొబ్బరి పీచు బండిల్స్ మద్యలో కవర్ చేసి 16 బ్యాగుల్లో 408.185 కేజీల నిషేదిత గంజాయిని అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు తేలింది. దీని విలువ సుమారుగా రెండు కోట్ల ఐదు లక్షల రూపాయలు ఉంటుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వివరాలు వెల్లడించారు. పట్టుబడిన నలుగురు వ్యక్తులను విచారించగా చింతూరు నుండి 20 కేఎం దూరంలో అటవీ ప్రాంతంలోగంజాయిని కొబ్బరి పీచు బండిల్స్ వీంధ్యలో లోడ్ చేసుకుని ఇట్టి గంజాయిని కొనుగోలు చేసి కంటైనర్లో గంజాయిని అక్రమంగా తరలిస్తుండగా చుంచుపల్లి పోలీసులు పట్టుకోవడం జరిగింది. తదుపరి విచారణలో ఇట్టి గంజాయిని కొనుగోలు చేసిన, అమ్మిన వ్యక్తులపై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుంది. అరెస్ట్ అయినా వారిలో మహారాష్ట్ర బీడ్ జిల్లా, గెవ్రాయి మండలం బెల్గావ్ గ్రామానికి చెందిన సూర్యవంశీ సంతోష్, ఉత్తరప్రదేశ్రాష్ట్రం ( కంటైనర్ డ్రైవర్ ) సంభాల్టిల్లా, షాబాజ్పుర్కలాన్,పాక్బారా మాన్సూర్పూర్మాఫీ గ్రామానికి చెందిన మహమ్మద్ ఉమర్, దేబ్రత చక్రబర్తి (కలిమెల మండలం, మల్కాన్గిరి జిల్లా, (గంజాయిని రవాణా చేయడంలో సహకరిస్తున్న వ్యక్తి), నరత్తం రాయ్ (మన్యంకొండ గ్రామం,మోటు మండలం, మల్కాన్ గిరి జిల్లా ఒరిస్సా రాష్ట్రం. (గంజాయిని రావాణ చేయడంలో సహకరిస్తున్న వ్యక్తి) లు ఉన్నారు. వీరి వద్ద నుంచి 80 పాకెట్లలో ఉన్న 408.185 కేజలు, విలువ సుమారుగా రూ .2,04,09,250 ఉంటుందన్నారు. 2025 జనవరి నుండి ఇప్పటివరకు సుమారుగా 84 కేసులలో 33 కోట్ల 44 లక్షల రూపాయల విలువ గల 6688 కిలోల గంజాయిని జిల్లా పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అంతేకాకుండా గంజాయి కేసులతో సంబంధం ఉన్న ముగ్గురు వ్యక్తులపై పీడియాక్టులను నమోదు చేసి జైలుకు తరలించడం జరిగిందన్నారు. మరో ముగ్గురికి సంబంధించిన ఆస్తులను కూడా జప్తు చేయడం జరిగిందని తెలిపారు. మరికొంతమందిపై పీడీ యాక్ట్ నమోదు చేసేందుకు పోలీసులు జాబితాను సిద్ధం చేస్తున్నారని తెలిపారు. ఈ గంజాయిని పట్టుకోవడంలో కృషి చేసిన కొత్తగూడెం సీసీఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు, సిబ్బంది, చుంచుపల్లి ఎస్సైలు రవికుమార్, ఉమ, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.





# ప్రశాంతత వాతావరణంలో ప్రారంభమైన సెకండ్ ఇయర్ పరీక్షలు

చంద్రుగొండ ప్రభాతవార్త :

చంద్రుగొండ కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో గురువారం ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ వార్షిక పరీక్షలు అత్యంత ఉత్సాహంగా, ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఉదయం నుండే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవడంతో సందడి వాతావరణం నెలకొంది. చంద్రుగొండ, అన్నపరెడ్డిపల్లి, జూలూరుపాడు, మండలాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు, మొదటి సంవత్సరం పరీక్షల రాసేందుకు ఉదయం 8 గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. పరీక్ష కేంద్రానికి చేరుకున్న విద్యార్థులను ఫ్లయింగ్ స్క్వాడ్, క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. అన్నపురెడ్డిపల్లి మండలానికి చెందిన కేజీబీవీ, బీసీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, కు చెందిన విద్యార్థులను, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సుల్లో పరీక్షా కేంద్రానికి తీసుకుని వచ్చారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ లైట్లు,



ఫ్యాన్లు, మినరల్ వాటర్, పరీక్ష కేంద్రం వద్ద ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సై శివరామకృష్ణ పరీక్ష కేంద్రానికి 100 మీటర్ల వరకు 144 సెక్షన్ విధించారు. 227 విద్యార్థులకు గాను, 224 మంది విద్యార్థులు హాజరయ్యారని. ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారని పరీక్షల సిఎస్ వి కవిత, డిఓ బి శ్రీనివాసరావు తెలిపారు.

# మండలంలో సుడిగాలి పర్యటన చేసిన శాసనసభ్యులు జారె

**- తొమ్మిది కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**- ప్రతి మండలంలో రైతులకు గోదాములు కట్టిస్తాము**

**- శాసనసభ్యులు జారె ఆదినారాయణ**

**చంద్రుగొండ ప్రభాతవార్త:** చంద్రుగొండ మండలంలో అశ్వరావుపేట



శాసనసభ్యులు జారె ఆదినారాయణ గురువారం సుడిగాలి పర్యటన చేసి రూ 9 కోట్ల 75 లక్షల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన 24 మందికి కళ్యాణ లక్ష్మి ్మ, షాది ముబారక్, చెక్కులను అలాగే వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి నుంచి వచ్చిన చెక్కులను లబ్ధిదారుల ఇంటికి శాసనసభ్యులు నేరుగా వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు జారె ఆదినారాయణ మాట్లాడుతూ... ఈరోజు మండలంలో ఉన్న గ్రామపంచాయతీలల్లో రూ



9 కోట్ల 75 లక్షల 50 వేలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందన్నారు. ఇందులో ముఖ్యంగా గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు, ప్రభుత్వ పాఠశాలలకు కాంపౌండ్ వాల్సు, వివో బిల్డింగు ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేయడం జరిగిందన్నారు. వాటితో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన కళ్యాణ లక్ష్మి ్మ షాదీ ముబారక్, సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అండి మండల కేంద్రాలలో రైతు గోదాములు, క్రీడా మైదానాలు, ప్రతి గ్రామపంచాయతీలో వివో బిల్డింగు నిర్మాణం చేపట్టాలనేదే తన లక్ష ్యం అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, కొన్ని చోట్ల ఇప్పటికే అనుమతులు కూడా వచ్చాయన్నారు. ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా పాలన ప్రజలకు అందించాలనే లక్ష ్యంతో తాను ముందుకు వెళుతున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో 14 గ్రామపంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు నెంబర్లు, తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, పంచాయతీరాజ్ డిఈ సైదుల్ రెడ్డి, ఏఈ శ్రీనివాసరావు, జిల్లా దిశ కమిటీ సభ్యులు బొర్రా సురేష్, నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యానాయక్, పర్ష వెంకటేశ్వర్లు, భీముడు, వనమా గాంధీ, తుమ్మలపల్లి సురేష్, సారేపల్లి శేఖర్, ఫజల్ బక్షి , ఇంజం అప్పారావు, ఇమ్రాన్, శ్రీను, చిన్నంశెట్టి మహేష్, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# కమలాపురం అంగన్వాడీలో గర్భిణీలకు సీమంతం వేడుకలు

ములకలపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :

పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ములకలపల్లి మండలంలోని కమలాపురం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో గురువారం గర్భిణీ స్త్రీలకు సీమంతం వేడుకలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వగ్గేల రాధ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వగ్గేల రాధ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. గర్భిణీలు క్రమం తప్పకుండా బలవర్ధక ఆహారం తీసుకోవాలని



సూచించారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే శిశువు ఆరోగ్యంగా పుడతారని, గర్భిణీలు వైద్యుల సూచనలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కరపటి పార్వతి, మిడియం రాణి, గొల్ల మల్లేశ్వరి, ఆశా వర్కర్ కుంజా సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన ప్రతి ఒక్కరూ సమాజానికి నిజమైన రియల్ హీరోలు.

– అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం అర్బన్ ఫిబ్రవరి 26(ప్రభాత వార్త):** రక్తదానం చేసిన ప్రతి ఒక్కరూ సమాజానికి నిజమైన రియల్ హీరోలు అవుతారని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం స్థానిక టిఎన్జిఓ ఫంక్షన్ హాల్లో గురువారం అంతర్జాతీయ సంస్థ వ్యూ లవ్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, రక్తదాన శిబిరాన్ని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ప్రాణాలను రక్షి ంచే మహత్తర సేవలో భాగస్వాములు కావడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు. రక్త దానం చేసిన ప్రతి ఒక్కరూ సమాజానికి నిజమైన"రియల్ హీరోలు" అని కొనియాడారు. వేసవి కాలంలో సాధారణంగా రక్తదానం చేసే వారి సంఖ్య తగ్గుతుందని, అలాంటి సమయంలో కూడా సేవా సంస్థ ముందుకు వచ్చి శిబిరం నిర్వహించడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షి ంచారు. దేశంలో జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ రక్తదానం చేయడానికి ముందుకు వచ్చే వారు తక్కువ మంది మాత్రమేనని తెలిపారు. సంవత్సరానికి కనీసం ఒక్కసారైనా రక్తదానం చేయడం వల్ల గుండె సంబంధిత సమస్యలు తగ్గే అవకాశం ఉందని, ఆరోగ్యపరంగా కూడా రక్తదానం లాభదాయకమని వివరించారు. ఒక యూనిట్ రక్తాన్ని ప్లాస్మా, ప్లేట్లెట్స్, రక్తంగా విభజించి ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో 200 మంది పాల్గొనగా 122 మంది రక్తదానం చేశారు. పెద్ద సంఖ్యలో స్వచ్ఛంద సేవకులు పాల్గొని మానవతా సేవకు తమ వంతు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చందు నాయక్, హెచ్ఓడి సందీప్, సంబంధిత అధికారులు, సేవా సంస్థ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




# ఈ నెల 28న అట్టహాసంగా భోగ్‌బండారో కార్యక్రమం

**-తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్‌సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు సమక్షంలో ఈనెల 28వ తేదీ శనివారం రోజున ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని భద్రాచలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, సంత్ సేవాలాల్ కమిటీ సభ్యులు మోహన్లాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజలు మరియు ముఖ్యంగా బంజారాలు గిరిజన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు గిరిజన ఉద్యోగులు, బంజారా జాతి పెద్దలు, యువతీ యువకులు, మేధావులు, రాజకీయ ప్రముఖులు, పుర ప్రముఖులు, విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# భద్రాద్రి దేవస్థానంకు కూలర్లు వితరణ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు గురువారం అమెరికా వాస్తవ్యులు ఆజరాపు శేషగిరిరావు, సరోజిని దంపతులు భక్తుల సౌకర్యార్థం రూ.3లక్షల విలువ గల 15 కూలర్‌లను వితరణ చేశారు. రానున్న వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కూలర్లను అందజేయడం పట్ల దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే.దామోదర్‌రావు, సహాయ దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రావణ్‌కుమార్, పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా, భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రశాంతంగా ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు

దుమ్ముగూడెం. ప్రభాతవార్త:

ప్రభుత్వ జూనియర్ కళాశాల దుమ్ముగూడెం లో మొదటి రోజు ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగాయిఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగినట్లు పరీక్షల చీఫ్ సూపర్డెంట్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి తెలిపారు ఈ పరీక్ష కేంద్రం నందు 163 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 153 మంది హాజరైనట్లు10 మంది గైర్హాజర్ అయినట్లు ఆమె తెలిపారు పరీక్షా కేంద్రాన్ని మండల తహసీల్దార్ మామిడి అశోక్ కుమార్ తనిఖీలు నిర్వహించి విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు సిట్టింగ్ స్క్వాడ్ దుమ్ముగూడెం ఎస్సై గణేష్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు.

# మొక్కజొన్న రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి: మడుపల్లి



**బోనకల్, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షం మరియు గాలి దుమారం వలన బోనకల్ మండలంలో వివిధ గ్రామాలలో రైతులు వేసిన మొక్కజొన్న పంట పూర్తిగా నేల మీద పడి పంట కు పూర్తి నష్టం జరిగినది. ఈ సందర్భంగా సిపిఎం మది ర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ రైతులు మొక్కజొన్న పంటకు ఎకరానికి 50,000 పెట్టుబడి పెట్టి, ఆరుగాలం కష్టపడి పంట చేతికి వచ్చే సమయానికి ప్రకృతి విలయతాండం వలన తీవ్రంగా నష్టపోయారని, నష్టం జరిగి నాలుగు రోజులు అవుతున్న వ్యవసాయ శాఖ అధికారులు నష్టపోయిన పంటలను పరిశీలించుటగాని, పరిహారం చెల్లించుటలో గాని ఇంతవరకు స్పందించకపోవడం ప్రభుత్వాలకు రైతులు మీద ఎంత ప్రేమ ఉన్నదో అర్థమవుతుందని, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి సంబంధిత అధికారులను మొక్కజొన్న పంట నష్టం అంచనా వేసి ఎకరానికి 50వేల నష్టపరిహారం చెల్లించాలని, అలాగే తేమశాతం అనే నిబంధనను పూర్తిగా ఎత్తివేసి మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో నష్టపోయిన మొక్కజొన్న రైతులందరినీ ఏకం చేసి ప్రత్యక్ష ఆందోళనకు దిగవలసి వస్తుందని హెచ్చరించారు. మొక్కజొన్న పంటలను పరిశీలించిన వారిలో సిపిఎం సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, కొమ్మినేని నాగేశ్వరరావు, కిలారు సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బంధం శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు గుగులోతు నరేష్, కొంగర భూషయ్య, అఫ్జల్, బండి నాగేశ్వరరావు, బండి పుల్లయ్య, ఆళ్లపాడు సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు, ఆళ్లపాడు టిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు రావినూతల, ఆళ్లపాడు పంట నష్టపోయిన రైతులు పాల్గొన్నారు.

# సేవాభావం అభినందనీయం, అనుసరణీయం

- ఐక్యతతోనే గ్రామాల అభివృద్ధి
- వైరా ఏసిపి సారంగపాణి



**బోనకల్, ప్రభాతవార్త :**

సేవాభావం అభినందనీయం, అనుసరణీయమని ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని వైరా ఏసిపి ఎస్. సారంగపాణి సూచించారు. ఎక్కడ ఉన్న తాము పుట్టిన గ్రామాలను మరిచిపోకుండా గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం, వసతుల కల్పనకు ప్రాధాన్యతనివ్వడం అలవర్చుకోవాలని ఆయన సూచించారు. రావల్లి గ్రామంలో చావా రవి శంకరప్రసాద్ తన సతీమణి వెంకటలక్ష్మి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ప్యూరిఫైర్ వాటర్ ప్లాంట్ను గురువారం సారంగపాణి ప్రారంభించారు. గ్రామంలో ప్రజలకు ప్యూరిఫైర్ వాటర్ను అందించాలనే లక్ష్యంతో ఈ ప్లాంట్ను ఏర్పాటు చేశారు. ప్లాంట్ను ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో సారంగపాణి మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పన జరిగితేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. తమకున్న దానిలో ఇతరులకు సాయం అందించడం గొప్ప విషయమని ఆయన అన్నారు. నిర్వహణ ఖర్చుతో త్రాగునీటిని అందించాలని భావించి ఈ ప్లాంట్ను ఏర్పాటు చేశారని గ్రామస్తులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం కావాలని పోటీ అనివార్యమైనప్పుడు పోటీపడి ఆ తర్వాత గ్రామాభివృద్ధి కోసం ఒకే గొంతుకగా నిలవాలని ఏసిపి సూచించారు. చిన్న గ్రామాలు ఐక్యతతో మెలిగినప్పుడే అభివృద్ధి చెందుతాయని ఘర్షణలు అభివృద్ధిని కుంటుపరుస్తాయన్నారు. యువత ఆదర్శంగా నిలవాలని వ్యసనాలకు దూరంగా మసులుకోవాలని ఆయన కోరారు. ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని ఆ లక్ష్య సాధన దిశగా పనిచేయాలని ఏసిపి సూచించారు. ఈ కార్యక్రమంలో మధిర సిఐ మధు, బోనకల్ ఎస్ఐ వెంకన్న, ప్లాంట్ నిర్వాహకులు చావా రవిశంకర ప్రసాద్, వారి కుటుంబ సభ్యులు రాధాకృష్ణ, గ్రామ సర్పంచ్ తాళ్లూరి వెంకట్రావమ్మ, టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, గ్రామ ప్రముఖులు ఏనుగు గాంధీ, ఏనుగు జనార్దన్, మందడపు చంద్రశేఖరరావు, ప్రభాకర్రావు, స్టాలిన్, ఉప సర్పంచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలన సామాజిక బాధ్యత

- శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ బట్ట అంజన్ బాబు



**మధిర ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ క్షయ నివారణ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఖమ్మంపాడులో క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు డిజిటల్ ఎక్స్రే నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని గ్రామ సర్పంచ్ బట్ట అంజన్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలు అయినా వారానికి మించిన దగ్గు , ఆకలి మందగించడం బరువు తగ్గడం సాయంత్రం జ్వరం రావడం చెమటలు పట్టడం వంటి లక్షణాలు ఉన్న వారు దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు తెమడ పరీక్ష , లేదా ఎక్స్రే పరీక్షలు చేయించుకోవాలని, క్షయ అంటువ్యాధి కనుక ఇతరులకు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకొని మందులు క్రమం తప్పకుండా వాడినట్లయితే క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండి క్షయ వ్యాధి రహిత ఖమ్మంపాడుగా కృషిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా. పృథ్వి రాజ్ నాయక్, సీనియర్ చికిత్స పర్యవేక్షకులు సందీప్, శివ, ఉపేందర్, ఉప సర్పంచ్ ఉషారాణి గ్రామ కార్యదర్శి అర్చన, టీబి నోడల్ పర్సన్ కొండయ్య, హెచ్. వి సుబ్బలక్ష్మి, సిహెచ్ఓ వడ్లమూడి వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు మువ్వ వెంకయ్య బాబు, ఆశా కార్యకర్తలు నాగూర్ బీ, విజయ, గ్రామపంచాయతీ సిబ్బంది ఐకెపి అంగన్వాడి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం పిఎఫ్ వివరాలు అందజేయాలి



**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 26:**

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ వైద్య సౌకర్యం అమలు చేయాలని, సీఎం పిఎఫ్ వివరాలు అందజేయాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో గురువారం డీజీఎం కొండాపురం (సీ హెచ్ పీ ) వి మదన్ నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగోత్ మంగీ లాల్, సంజీవ్, వెంకటేశ్వర్లు, పి వీరభద్రం, లక్ష్మీనారాయణ, నగేష్, సాంబయ్య, లింగయ్య, ఆనంద్, లక్ష్మణ్, అరుణ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రవి హైబ్రిడ్ సీడ్స్ పరిశీలించిన రైతులు



**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 26:**

మణుగూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు ఆధ్వర్యంలోశుక్రవారం రైతులు సుజాతనగర్ లో క్షేత్రస్థాయిలో పర్యటించి అక్కడ రవి హైబ్రిడ్ సీడ్స్ సీడ్, వివిధ రకాల మిర్చి విత్తన సాగు ప్లాంటును పరిశీలించారు. రవి సీడ్స్ అధినేత మన్నేపల్లి రవి రైతులకు విత్తనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు రైతులు కముజు చంద్రమోహన్, మేడ నరసింహారావు కోర్స చంద్రయ్య, పూర్ణయ్య, గోపయ్య, చంద్రయ్య, పాపారావు తదితరులు పాల్గొన్నారు.




# యడవల్లి జడ్పి ఉన్నత పాఠశాలకు ఎన్ఎంఎంఎస్లో జిల్లా టాప్ ర్యాంకులు

- ఖమ్మం జిల్లాలో ఫస్ట్, సెకండ్, ఫోర్త్ ర్యాంకులు సాధించి సత్తా చాటిన విద్యార్థులు

**ముదిగొండ ప్రభాతవార్త:** యడవల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాల విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ పరీక్ష ఫలితాలలో విశేష ప్రతిభ కనబరిచి ఖమ్మం జిల్లాలో అగ్రస్థానాలను సాధించారు. నిన్న వెలువడిన ఫలితాలలో పాఠశాలకు జిల్లా ఫస్ట్, సెకండ్ మరియు ఫోర్త్ ర్యాంకులు లభించడం విశేషం. అదేవిధంగా మరో ఇద్దరు విద్యార్థులు కూడా ఎన్ఎంఎంఎస్లో ఉత్తీర్ణులై పాఠశాలకు కీర్తి తీసుకొచ్చారు. ఫస్ట్ ర్యాంక్ను ఆవుల సాత్విక్ సాధించగా, సెకండ్ ర్యాంక్ను డి. యక్షిత, ఫోర్త్ ర్యాంక్ను పోచం భరత్ కుమార్ అందుకున్నారు. అలాగే ఐతన బోయిన రేవంత్, ఆదామ్ షరీఫ్ కూడా పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. విద్యార్థులకు అవసరమైన ప్రత్యేక శిక్షణను గణిత ఉపాధ్యాయులు బాల నరసింహారావు అందించారు. ప్రతిరోజూ పాఠశాలలో 8వ పీరియడ్ సమయంలో ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం ద్వారా విద్యార్థులను పరీక్షకు సన్నద్ధం చేశారు. ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల ఫలితంగా ఈ విజయాలు సాధ్యమయ్యాయని పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి. ర్యాంకులు సాధించిన విద్యార్థులను మరియు శిక్షణ అందించిన నరసింహారావును ప్రధానోపాధ్యాయులు నాగలక్ష్మి, ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ యరకల భారతమ్మ, ఉప సర్పంచ్ యరకల ఉపేందర్, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, పాఠశాల ఏఏపీసీ చైర్మన్ కందిమల్ల లక్ష్మి, గ్రామ పెద్దలు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, స్కేవెంజర్ రాంప్రసాద్ అభినందించారు.

# రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలి : వైరా ఏసీపీ సారంగపాణి

**బోనకల్, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం కల్పించాలనే ఉద్దేశంతో బోనకల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్ క్యాంపెయిన్-2026" (ఫేజ్-2) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైరా ఏసీపీ వాహనదారులకు రోడ్డు నియమాల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కారణంగా జరిగే ప్రమాదాలు, కుటుంబాలపై పడే ప్రభావం, చట్టపరమైన చర్యలు, ప్రాణనష్టం వంటి అంశాలను నొక్కి చెప్పారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల క్షణిక నిర్లక్ష్యం జీవితాంతం బాధకు దారితీస్తుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు ప్రయాణికులు సీటు బెల్ట్ ధరించడం తప్పనిసరని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, మొబైల్ వాడకం, సిగ్నల్ జంపింగ్, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడింగ్ నివారించాలన్నారు. ఎల్లప్పుడూ ఎడమ వైపున ఉంటూ, జీబ్రా క్రాసింగ్ ఉపయోగించాలని తెలిపారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ మధు , ఎస్సై పొదిలి వెంకన్న సిబ్బంది పాల్గొన్నారు.



# హమాలీ కార్మికులకు మెరుగైన వసతులు కల్పించాలి...

– సివిల్ సప్లయిస్ అధికారికి సమస్యలు వివరించిన సిపిఐ బృందం

– జిల్లా అధికారి నుంచి సానుకూల స్పందన : సాబీర్ పాషా

**కొత్తగూడెం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** జిల్లా పరిధిలోని సివిల్ సప్లయిస్ విభాగం, వేర్‌హౌస్ గోడౌన్లలో పనిచేస్తున్న హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా నేతృత్వంలో జిల్లా సివిల్ సప్లయిస్ అడిషనల్ మేనేజర్ మహేష్ కు వినతిపత్రం సమర్పించారు. సమస్యలను అధికారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ... గోడౌన్లలో కార్మికులకు కనీస సౌకర్యాలైన రెస్ట్ షెల్టర్లు, సైకిల్ షెడ్లు అదేవిధంగా మరుగుదొడ్లు లేక హమాలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఎగుమతి, దిగుమతి రేట్లను వెంటనే పెంచాలని కోరామని తెలిపారు. కార్మికుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన సివిల్ సప్లయిస్ జిల్లా అధికారి, వీటిని త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ



ఇచ్చారని సాబీర్ పాషా తెలిపారు. సమస్యలు పరిష్కారం కానిపక్షంలో ఆందోళనలు చేపడతామని, అవసరమైతే సమ్మె బాట పడతామని తెలిపారు. ప్రతినిధి బృందంలో కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గెద్దాడు నగేష్, హమాలీ కార్మిక సంఘం నాయకులు రాములు, రమణయ్య, సూరయ్య తదితరులు ఉన్నారు.

# ఇంటర్మీడియట్ ద్వితీయ భాషా పరీక్ష ప్రశాంతంగా నిర్వహణ

– జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు

**కొత్తగూడెం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు–మార్చి 2026లో భాగంగా గురువారం నిర్వహించిన ద్వితీయ భాషా (తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ, జీఎఫ్‌సీ) థియరీ పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించబడినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 37 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించగా సాధారణ విభాగంలో 6,743 మంది, వృత్తి విద్యా విభాగంలో 1,895 మంది విద్యార్థులు కలిపి మొత్తం 8,638 మంది విద్యార్థులకు ఉండగా , అందులో సాధారణ విభాగంలో 6,622 మంది, వృత్తి విద్యా విభాగంలో 1,822 మంది కలిపి మొత్తం 8,444 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు వెల్లడించారు. సాధారణ విభాగంలో 121 మంది, వృత్తి విద్యా విభాగంలో 73 మంది కలిపి మొత్తం 194 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఒక మాల్ప్రాక్టీస్ కేసు భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నమోదు చేయబడినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టినట్లు, తదుపరి రోజు పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి తెలిపారు. ప్రశ్నాపత్రాల భద్రత, సీసీ కెమెరా పర్యవేక్షణ, పోలీసు బందోబస్తు, ఫ్లైయింగ్ స్క్వాడ్ తనిఖీలు క్రమబద్ధంగా నిర్వహించబడినట్లు తెలిపారు.

# ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్‌ను కలిసిన ఈపి ఆపరేటర్స్

– వికే కోల్ మైన్స్‌కి పోస్టింగ్ కోసం వినతిపత్రం...

**రుద్రంపూర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** కొత్తగూడెం ఏరియా జీకే ఓసీలో సుమారు 20 సంవత్సరాలు ఈపీ ఆపరేటర్లుగా విధులు నిర్వహించి వికే కోల్ మైన్స్ ప్రాజెక్ట్ అనుమతులు ఆలస్యం అవ్వడం వల్ల సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసీపీకి డిప్యూటేషన్ పంపించారు. సుమారు 3 సంవత్సరాల నుండి 80 కిలోమీటర్లు ప్రయాణం చేసి విధులు నిర్వహిస్తున్నామని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ను కలిసి తమ డిప్యూటేషన్ రద్దు చేపించి వీకే ఓసి పర్మినెంట్ మైన్ కి పోస్టింగ్ తెప్పించాలని వినతి పత్రం ఇచ్చారు. ఈపీఆపరేటర్స్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతలో క్రియాశీలక పాత్ర పోషించి సింగరేణి సంస్థ అభివృద్ధి పథంలో నడుచుటలో సింగరేణి సంస్థకే గుండె కాయగా , ముందు వరుసలో ఉండి కొత్తగూడెం ఏరియాను సింగరేణి సంస్థ లో ముందు వరుసలో ఉండే విధంగా కృషి చేశామని తెలియజేశారు. సింగరేణి సంస్థలో సుమారు 30 సంవత్సరాలు విధులు నిర్వహించి 55 సంవత్సరాల వయసులో కొత్తగూడెం నుండి సత్తుపల్లికి ప్రయాణం చేసి విధులకు హాజరు కావాల్సి వస్తుందని మానసికంగా , ఆరోగ్య సమస్యలు బిపి , షుగర్ వ్యాధులతో బాధపడు



తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ ఏరియా జనరల్ మేనేజర్ లు శాలెం రాజు , చింతల శ్రీనివాస్ ఇతర ఉన్నతాధికారుల తో చర్చించి , ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామ్ సింగ్, అశోక్, సూర్యనారాయణ, శ్రీనివాస్, ఎస్.డి హైమద్ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# టీపీసీసీ సభ్యులు జె.బి. శౌరిని మర్యాదపూర్వకంగా కలిసిన అహ్మద్

**కొత్తగూడెం టౌన్,ప్రభాతవార్త:** కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఇటీవల నియమితులైన కాంగ్రెస్ నాయకులు ఎస్.జె.కె. అహ్మద్ గురువారం టీపీసీసీ సభ్యులు జె.బి. శౌరిని కొత్తగూడెం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అహ్మద్‌కు జె.బి. శౌరి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా అహ్మద్ నియమితులవడం ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఎం.డి. గౌస్, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీరా సురేష్, జనతా ఫౌండేషన్ సభ్యులు ఏ.వి. రాఘవ, ఎం.డి. మున్నా తదితరులు పాల్గొన్నారు.



# మైనారిటీ పథకాలను సద్వియోగం చేసుకోండి...

– రాష్ట్ర మైనారిటీ నాయకులు డా.నయీమ్ ఖురేషి

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ



ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 2025 2026 ఆర్థిక సత్సరంలో మైనారిటీ కోసం రెండు ప్రత్యేక పథకలు ప్రవేశ పెట్టారని రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి గురువారం ఓ ప్రకటన లో తెలిపారు. అర్హులైన వారు టిజిఓబి ఏం ఏం ఎస్ పోర్టల్ లో ఈ నెల మర్చి 1వ తేదీ వరకు దరఖాస్తు చెకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని జిల్లా లో ఉన్న ముస్లిం భౌద్దులు,సిక్కులు, పార్శిలు, జైనులు, స్వయం ఉపాధి పొండేందుకు గాను ఈ పథకంలను సద్వియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ స్కూటీ పథకం యూనిట్ విలువ రూ 1.50లక్షలకి సబ్సిడీ రూ. 1.20లక్షలు అభ్యర్థి వాటా రూ. 30వేలు ఉంటుందని అర్హతలు ఆధార్, ఫుడ్ సెక్యూరిటీ కార్డుతో పాటు వయసు 21 నుంచి 40 సంవత్సరలు ఉండాలని ఆర్టియే ద్వారా డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని వార్షికాదాయం గ్రామీణ ప్రాంతంలో రూ 1.5 లక్షల లోపు పట్టణ ప్రాంతలో రూ. 2 లక్షలు లోపు ఉండాలని అన్నారు. అదేవిదంగ తురకకాశి పథకం, యూనిట్ విలువ రూ 60 వేలు. 10వేలు తుల్కిట్స్ రూ. 50 వేలు జనరేటర్ దానికి అభ్యర్థి తురక కాశి ముస్లిం అయి ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ ల కోసం తలపెట్టిన పథకాన్ని సద్వియోగం చేసుకోవాలనీ నయీమ్ ఖురేషి కోరారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ఉపాధి పనులను పరిశీలించిన సర్పంచ్

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:**



సుజాతనగర్ మండలంలోని గరీబ్ పేట పంచాయతీ లక్ష్మీపురంతండ గ్రామంలో రైతుల పంట పొలాల్లో జరుగుతున్న ల్యాండ్ లెవెలింగ్ ఉపాధి హామీ పనులను గురువారం పంచాయతీ సర్పంచ్ దివ్యతేజ పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి రోహిణి, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకన్న తో కలిసి పని ప్రదేశానికి వెళ్లి కూలీలతో మాట్లాడారు. వారి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కొలతల ప్రకారం పనులు చేసుకోవాలని చెప్పారు. వారి వెంట ఉపాధి హామీ మేట్లు భూక్యా శ్రీనివాస్, బానోత్ శివకుమార్, బానోత్ మాన్సింగ్, అజ్మీరా వెంకన్న, వాంకుడోత్ రూప్లా, భీమా, జామ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇళ్ల కూల్చివేతపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఖండించిన బీజేపీ నేత పొనిశెట్టి వెంకటేశ్వర్లు

**పాల్వంచ టౌన్,ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):** ఖమ్మం అర్బన్ పరిధిలోని వెలుగుమట్ల గ్రామ సమీపంలో పేదల ఇళ్లపై ప్రభుత్వం చేపట్టిన చర్యలను భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్రంగా ఖండించినట్లు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు.వెలుగుమట్లలో పేదల ఇళ్ల కూల్చివేత ఘటనపై పాల్వంచలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సుమారు పది సంవత్సరాల క్రితం భూదాన్ భూముల్లో దాదాపు 800 పేద కుటుంబాలు ఇళ్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్నారని చెప్పారు.గత ప్రభుత్వాల హయాంలో అధికారులే ఇంటి నంబర్లు, విద్యుత్ మీటర్లు,రోడ్లు వంటి మౌలిక వసతులు కల్పించారని గుర్తు చేశారు. ప్రభుత్వం గుర్తించిన ఇళ్లను ఇప్పుడు అక్రమమని పేర్కొంటూ కూల్చివేయడం దారుణమని మండిపడ్డారు.ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా భారీ సంఖ్యలో పోలీసులు,రెవెన్యూ సిబ్బందితో వెళ్లి జెసిబిల ద్వారా పేదల ఇళ్లను నేలమట్టం చేయడం క్రూర చర్య అని విమర్శించారు. చిన్నపిల్లలు,మహిళలు, వృద్ధులు ఉన్న విషయాన్ని కూడా పరిగణలోకి తీసుకోకుండా వందలాది కుటుంబాలను నడిరోడ్డుపైకి నెట్టివేయడం అమానుషమని అన్నారు.పదేళ్లుగా నివాసం ఉంటున్న పేదల ఇళ్లను ఒక్కరోజులోనే కూల్చివేయడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.పెద్ద ఎత్తున ప్రభుత్వ,దేవాదాయ,చెరువు భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోకుండా,చిన్న స్థలాల్లో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న నిరుపేదలపైనే బలప్రయోగం చేయడం దౌర్భాగ్యకరమని అన్నారు.ఎన్నికల సమయంలో పేదల సంక్షేమం పేరుతో ఓట్లు కోరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు అదే పేదల గూటిని కూల్చివేస్తోందని విమర్శించారు.వెలుగుమట్ల ఘటనలో బాధితులకు తక్షణ నష్టపరిహారం,ప్రత్యామ్నాయ స్థలాలు,గృహ నిర్మాణం కల్పించే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో లింగగిరి వెంకట్రామామయ్య,మాలోత్ ప్రశాంత్, చి.శేఖర్, కొత్తపల్లి విజయ్,బానోత్ బాలాజీ,చి. రాజా తదితరులు పాల్గొన్నారు.



# బూదన్ భూ బాధిత కుటుంబాలకు ప్రత్యామ్నాయం చూపండి

**- జర్నలిస్టు రఘుపై మండిపడ్డ ఖమ్మం టీడీపీ నేతలు**

**ఖమ్మం అర్బన్,ఫిబ్రవరి26(ప్రభాతవార్త):** వెలుగుమట్ల భూదాన్ భూములను ప్రభుత్వం స్వాధీన పరుచుకునే క్రమంలో నిరుపేదలైన ప్రజలకూ ప్రత్యామ్యాయం చూపించాలి జిల్లా టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా టిడిపి నేతలు కేతినేని హరీష్, వాసిరెడ్డి భాస్కరరావు మాట్లాడుతూ... నిరుపేదలు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుంటే ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కాళ్లపై పడినా కనికరం చూపలేదని, నిలువ నీడ లేకుండా చేసి రోడ్డున పడేశారని బాధితుల కన్నీటి బాధ పట్టనట్లు పూర్తి చేశారని మండిపడ్డారు, పొద్దంతా కష్టపడి పనులు చేసుకునే కూలీలపై దౌర్జన్యం చేసి నేలమట్టం చేయడం అత్యంత దారుణమని అన్నారు, రోజువారి కూలీలు అప్పులు తెచ్చి ఇల్లు నిర్మించుకుంటే అకస్మాత్తుగా ఉదయాన్నే జేసిబి లతో 2 వేల మంది పోలీసుల సహాయంతో అభాగ్యుల ఇళ్లు కూల్చివేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు, బిక్కు బిక్కుమంటు ఎటు పోవాలో ఎక్కడ ఉండాలో తేలిక చంటి పిల్లలతో పునరావాస కేంద్రాల్లో తల దాచుకోవాల్సి పరిస్థితిని చూస్తే అత్యంత దారుణమని అన్నారు,గత 8 సంవత్సరాలుగా ఇళ్ళ నిర్మాణాలు జరుగుతుంటే కరెంటు మీటర్లు ఎందుకు ఇచ్చారని, ప్రభుత్వ భూములలో భారీ నిర్మాణాలు చేపట్టవద్దని తెలపని



సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, జర్నలిస్ట్ రఘు, ఈ ఘటనకు కులం రంగు పూయడమే కాక పక్క రాష్ట సీఎం చంద్రబాబు గారి హస్తం ఉందని అసత్యపు ప్రచారం చేయడం దుర్మార్గపు చర్య అని ఖండించారు,టిడిపి పార్టీ స్థాపించినప్పటికీ జర్నలిస్టు రఘు, తమరు పుట్టి ఉండరు నీకు తెలుసో లేదో తెలుగు రాష్ట్రాల్లో ఏ గ్రామానికి వెళ్లిన తెలుగుదేశంపార్టీ ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, హయాంలోనే ఇళ్ల స్థలాలు సొంతింటి కల నెరవేరిందని చెబుతారు, చరిత్ర చూసుకో వేల ఎకరాల్లో పరిశ్రమలు స్థాపించి ఎంతో మంది యువతకు ఉపాధి కల్పించిన చంద్రబాబు ఈ కొద్దిపాటి భూమికి చంద్రబాబు హస్తం ఉందని తప్పు మాట్లాడారు, తక్షణమే జర్నలిస్టు రఘు, దాసరి శ్రీనివాస్, తమ మాటలను వెనక్కి తీసుకోవాలి లేకుంటే దానికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కన్నెటి పృధ్వీ, నాగండ్ల లక్ష్మణ్, వెంకన్న, శివ తదితరులు ఉన్నారు.

# లెప్రసి ట్రీట్మెంట్ మిస్ చేయవద్దు

**- అడిషనల్ డి.ఎం.హెచ్.ఓ. డా. బి. చందు నాయక్**

**ఖమ్మం వైద్య విభాగం, ఫిబ్రవరి 26(ప్రభాతవార్త):** లెప్రసీ కేసు మిస్ కాకుండా వైద్యం అందించాలని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు నాయక్ అన్నారు. గురువారం లెప్రసి రివ్యూ మీటింగ్ ప్రేరణ సమావేశ మందిరంలో జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో లెప్రసీ విభాగంలో నోడల్ ఆఫీసర్లుగా పనిచేస్తున్న సిబ్బంది, డి.పి.ఎం.ఓ. లు, ఏ.పి.ఎం.ఓ.లకు లెప్రసి పారా మెడికల్ ఆఫీసర్ బి. భోజ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. డాక్టర్ చందు నాయక మాట్లాడుతూ..జనవరి 30 నుండి ఫిబ్రవరీ 13 వరకు నిర్వహించిన స్పర్శ్ లెప్రసీ అవగాహన క్యాంపేయిన్ లో అనుమానిత లెప్రసి కేసులను సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ సమక్షంలో కేసును పాజిటివ్ గా ధ్రువీకరించి ట్రీట్మెంట్ మొదలు పెట్టాలని, లెప్రసిలో ముందస్తుగా గుర్తించడం ద్వారా పేషంట్ కు ఎలాంటి నష్టం ఉండదని, వెంటనే ట్రీట్మెంట్ ఇవ్వడం వల్ల పూర్తిగా నయం అయ్యే అవకాశం వందశాతం ఉంటుందని, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్లు ప్రతి నెల ఆశ డే మీటింగులకు హాజరై లేప్రసి వ్యాధి పట్ల అవగహన కల్పించాలని, రెగ్యులర్ గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి లెప్రసి వ్యాధి పట్ల హెల్త్




ఎడుకేషన్ చేయాలని, ఒక కేసును గుర్తించాక 6 నెలల ట్రీట్మెంట్ ఇచ్చిన తర్వాత పూర్తిగా తగ్గిన విషయం పరీక్షి ంచి పి.బి. కేస్ అయితే 2 సంవత్సరాల విరామం, ఎం.బి. కేసు అయితే 5 సంవత్సరాల విరామం లోపు మళ్లీ పరీక్షంచాలని, కొత్త కేసు నమోదైనప్పుడు ఆ కేసు ఇంటి చుట్టుపక్కల కనీసం 300 గృహముల వరకు కొత్త కేసుల కోసం ఫోకల్ సర్వే చేయాలనీ, లెప్రసి అక్టివిటీస్ ప్రతిరోజూ నిర్వహించాలని, గ్రామాల్లో ప్రతిరోజూ లెప్రసీ అవగాహన కల్పించాలని అడిషనల్ డి.ఎం.హెచ్.ఓ. డా. బి. చందు నాయక్ తెలిపారు.కార్యక్రమంలో డి.పి.ఎం.ఓ. అఫ్జల్ మియా, జి. భద్రు, ఫిజియోతెరెపిస్ట్, కే. వెంకట్, దూప్ సింగ్, లెప్రసీ నోడల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# బడా బాబుల విలాసాల కోసమే పేదల ఇళ్ల కూల్చివేతలు

**- బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**

**ఖమ్మం ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పేదల పట్ల అత్యంత అమానుషంగా వ్యవహరిస్తోందని, బడా బాబులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే దశాబ్దాలుగా నివాసం ఉంటున్న పేదల ఇళ్లను కనికరం లేకుండా నేలమట్టం చేస్తోందని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. గురువారం ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక మంత్రులు, రెవెన్యూ అధికారుల తీరుపై నిప్పులు చెరిగారు. దాతలు పేదల కోసం ఇచ్చిన భూములను కాజేయాలని చూస్తున్న అధికార పక్ష నేతల కుట్రలను వారు తీవ్రంగా ఎండగట్టారు.దశాబ్దాల క్రితం దాతలు పేదల నివాసాల కోసం దానంగా ఇచ్చిన భూముల్లో చిన్నపాటి గుడిసెలు వేసుకుని జీవిస్తున్న అమాయక ప్రజలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని బీజేపీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లకు వెళ్లి పంచనామాలు చేసి, వారి నుంచి ఆధార్ కార్డులు లాక్కొని, కనీసం 24 గంటల సమయం కూడా ఇవ్వకుండానే రాత్రికి రాత్రే బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేయడం ప్రభుత్వ రాక్షసత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. పసిపిల్లలు, వృద్ధులు, గర్భిణులు, మహిళలు అనక రోడ్డున పడి



కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నా అధికారుల్లో కనీస మానవత్వం లోపించిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం తమ కమీషన్ల, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే ఈ దారుణాలకు ఒడిగడుతున్నారని ఆరోపించారు. తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి వంటి మంత్రులు మూడు ప్రభుత్వాలు మారినా పదవుల్లో ఉంటూ పేదలకు చేసిందేమీ లేదని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని, ఆ లోటును పూడ్చుకునేందుకే ఇలాంటి భూముల అమ్మకాలకు తెరలేపిందని బీజేపీ నేతలు ఆరోపించారు. మీడియా సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, మందడప సుబ్బారావు, నకిరికంటి వీరభద్రం, వీరవెల్లి రాజేష్,రవి రాథోడ్, రవి గౌడ్, శాసనాల సాయిరాం, మందా సరస్వతి, రుద్రగని మాధవ్, పిల్లల మరి వెంకట్, పాలెపు రాము, నలమాస్ శ్రీనివాస్, వల్లాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ సెకండ్ ఇయర్ మొదటిరోజు పరీక్షలు ప్రశాంతం

**- ఇంటర్మీడియట్ జిల్లా అధికారి రవిబాబు**

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి26ప్రభాతవార్త :** జిల్లాలో ఇంటర్ రెండవ సంవత్సరం మొదటి పరీక్ష ద్వితీయ భాష పేపర్ 1 గురువారం ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి రవిబాబు ఒక ప్రకటనలో తెలిపారు.పరీక్షకు జనరల్, ఒకేషనల్ కలిపి 16 వేల 829 మంది హాజరు కావాల్సి ఉండగా, 16 వేల 525 మంది హాజరు అయ్యారని, 304 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఎక్కడా మాల్ ప్రాక్టీస్ నమోదు కాలేదని, పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడి యేట్ జిల్లా అధికారి రవిబాబు ఆ ప్రకటనలో తెలిపారు.




# నిర్వాసితులకు పునరావాసం కల్పించాలి

**- డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలి**

**- వామపక్షాలు డిమాండ్**

**- బాధితులకు పరామర్శ - కలెక్టర్‌కు వినతి**

**ఖమ్మం ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**



ఖమ్మం పట్టణంలో వెలుగు మట్ల ప్రాంతంలో ఇండ్ల కూల్చివేతలో నిర్వాసితులైన వారందరికీ వెంటనే పునరావాసం కల్పించాలని, ప్రత్యామ్నాయం నివాసం ఏర్పాటు చేసేంత వరకు పునరావాస కేంద్రాలు నిర్వహించాలని వామపక్షాల నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెలుగు మట్లలోని ఇండ్లను కూల్చడం తొందరపాటు చర్య అని యుద్ధ రంగాన్ని తలపించే రీతిలో పెద్ద సంఖ్యలో పోలీసులు మోహరించి భయోత్పాతం సృష్టించాల్సిన అవసరం లేదని వారు తెలిపారు. గురువారం అంబేడ్కర్ భవన్లో ఉన్న వెలుగుమట్ల నిర్వాసితులను పరామర్శించారు. వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెలుగుమట్ల ప్రాంతంలో వామపక్షాల నాయకులు పర్యటించి వాస్తవ పరిస్థితులను తెలుసుకున్నారు. వామపక్షల నేతల ముందు బాధితులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా వామపక్షాల నాయకులు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి తక్షణ సాయంగా లక్ష రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. భూదాన్ భూమిలో ఆశ్రయం ఏర్పాటు చేసుకుని నివసిస్తున్న 600 కుటుంబాలకు సంబంధించిన రెండు వేల మంది జీవిస్తున్నారని వారందరికి ఎటువంటి హెచ్చరికలు లేకుండా బుల్ డోజర్లతో విరుచుకుపడి కూల్చివేశారని ఇది ఒక అమానుష ఘటన అని వామపక్షాల నేతలు తెలిపారు. యంత్రాలతో కూల్చివేతలు జరిగాయని పిల్లలు, వృద్ధులు, మహిళలు అనే విచక్షణ లేకుండా బయటకు గెంటివేశారని వారు తెలిపారు. అంతే కాకుండా అడ్డుకోవడానికి ప్రయత్నించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేశారని వారు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా బాధితులను ఆదుకునే ప్రయత్నం చేయాలని వామపక్షాల నాయకులు డిమాండ్ చేశారు. ఇండ్ల కూల్చివేతకు గురైన కుటుంబాలకు ఎటువంటి షరతులు లేకుండా అదే స్థలంలో డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని నిర్వాసితులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తిరిగి వసతి కల్పించేంత వరకు నిర్వాసితులకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎంఎల్) మాస్లైన్ జిల్లా కార్యదర్శులు దండి సురేష్, నున్నా నాగేశ్వరరావు, గోకినేపల్లి వెంకటేశ్వరరావు, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, సిపిఐ నాయకులు శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు, సీతామహాలక్షి ్మ, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, సాంబశివారెడ్డి, తాటి నిర్మల, గాదె లక్షి ్మ నారాయణ, శ్రావణ్, చింతల రమేష్, సిపిఎం నాయకులు మాచర్ల భారతి, వై. విక్రం, యర్రా శ్రీనివాస్, మాస్లైన్ నాయకులు సివై పుల్లయ్య, వై. ప్రకాష్, శిరోమణి, ఝాన్సీ, వివిధ పార్టీల నాయకులు బషీర్, మస్తాన్, శ్రీకాంత్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- సొంతింటి కల నెరవేర్చటమే ప్రభుత్వ లక్ష్యం**

**- పినపాక శాసనసభ్యులు పాయం**

**- ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే**





**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 26:**
రామచంద్రాపురం గ్రామపంచాయతీ పరిధిలోని సత్యనారాయణపురం కాలనీలో నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమం లో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సొంతింటి కల నెరవేర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి కుటుంబం సురక్షితమైన గృహంలో నివసించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తయిన లబ్ధిదారురాలు దాహు విజయను అభినందిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని కుటుంబ అభివృద్ధి సాధించాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు బూరెడ్డి వెంకట రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ కుటుంబ సభ్యులు రామచంద్రాపురంలో తమ కుటుంబ సభ్యుల అంత్యక్రియల కొరకు కబరస్థాన్ ను ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందచేయగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం సర్పంచ్ బూరెడ్డి స్వాతి, ఐసిడిఎస్ సిడిపిఓ రేవతి, ఎంపీడీఓ ముత్యాలరావు, హౌసింగ్ డీఈ సబయ్ రామ్, ఏపీఓ సీతారామయ్య, ఏఈ ఉదయ్ కుమార్, విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ మనిదీప్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు మెనూ సక్రమంగా అందజేయాలి

**- ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలి**

**- పినపాక ఎమ్మెల్యే పాయం**





**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 26:**
అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార మెనూ సక్రమంగా అమలు చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారంమణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజాభవన్ లో మండలంలోని మూడు సెక్టార్ల పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ, సేవల నాణ్యత, మౌలిక వసతుల స్థితిగతులపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (పీవో ), సూపర్‌వైజర్లు తో అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార మెనూ సక్రమంగా అందుతోందా లేదా అన్న అంశంపై సమగ్ర చర్చ జరిపారు. పక్కా భవనాలు, ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతులు, ఆయా కేంద్రాలలో తాగునీరు, మరుగుదొడ్లు లేని విషయం వెల్లడవగా, మరికొన్ని కేంద్రాలలో అన్ని సదుపాయాలు ఉన్నాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న మౌలిక వసతుల లోపాలను ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నిధులు మంజూరు చేయించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను అడిగి తెలుసుకుని, లిఖితపూర్వకంగా దరఖాస్తులు అందజేస్తే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ పథకాలకు అర్హులైన టీచర్లకు ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ పథకాలను అందించే దిశగా చర్యలు తీసుకుంటానని అన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది మరింత బాధ్యతతో పని చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించకూడదని అన్నారు. పిల్లలకు మెరుగైన సేవలు అందించేందుకు అందరూ సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలోఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (పీవో ), సూపర్‌వైజర్లు అంగన్వాడీ టీచర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు ఉత్సాహంగా జర్నలిస్ట్ కప్ క్రికెట్ పోటీలు

**- అతిథిలుగా హాజరైన ఎక్సైజ్ సిఐ రాజి రెడ్డి, ఎస్ఐలు సురేష్, నాగుల్ మీరా**





**పినపాక,ప్రభాతవార్త,ఫిబ్రవరి 26:**
పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎల్చిరెడ్డిపల్లి క్రికెట్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న జర్నలిస్ట్ కప్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు రెండో రోజు ఉత్సాహభరితంగా సాగాయి. రెండో రోజు టోర్నమెంట్ పోటీలకు మణుగూరు ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి, ఎస్ఐలు సురేష్, నాగల్ మీరా గౌరవ అతిథులుగా విచ్చేసి టోర్నమెంట్ లో పాల్గొని, క్రికెట్ ఆడి అభిమానులను అలరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు, అధికారులు, ప్రజాప్రతినిధుల ఐక్యత, క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న జర్నలిస్ట్ కప్ క్రికెట్ టోర్నమెంట్ అభినందనీయమని అన్నారు. టోర్నమెంట్లో జరుగుతున్న మ్యాచ్లు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయని అన్నారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో పోటీపడుతూ విజయం సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. టోర్నమెంట్ను విజయవంతంగా నిర్వహిస్తున్న కమిటీకి వారు అభినందనలు తెలిపారు. రెండో రోజు పోటీలలో పినపాక ప్రజాప్రతినిధులు, కరకగూడెం జర్నలిస్టులకు మధ్య జరిగిన పోటీలో కరకగూడెం జర్నలిస్టులు విజయం సాధించారు. మధ్యాహ్నం జరిగిన మరో పోటీలో ఉపాధ్యాయులు బిటిపిఎస్ జెపిఎలకు మధ్య జరిగిన పోటీలో బిటిపిఎస్ జెపిఏ జట్టు విజయం సాధించారు. మరో పోటీలో పినపాక పోలీస్ వర్సెస్ కరకగూడెం ఎంపీడీవో కార్యాలయం ఉద్యోగులతో జరిగిన పోటీలో పోలీస్ జట్టు విజయం సాధించింది. సాయంత్రం జరిగిన మరో పోటీలో ఎక్సైజ్ శాఖ అధికారులు, పినపాక ఎంపీడీవో జట్ల మధ్య జరిగిన పోటీలో పినపాక ఎంపీడీవో జట్టు విజయం సాధించింది. పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అతిథులు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డులు అందజేయడం జరిగింది.

## ప్రభుత్వ ఐటీఐలో పీఎంకేవీవైలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

- మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి26:** మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో పిఎంకెవివై పథకం ద్వారా ఏర్పాటుచేసిన షార్ట్ టర్మ్ కోర్సుల ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ఐటిఐ ప్రిన్సిపాల్ జి రవి తెలిపారు. ఆయన గురువార తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో పిఎంకెవివై పథకం కింద అసిస్టెంట్ ఎలక్ట్రిషన్, మెకానికల్ మెయింటెనెన్స్ కోర్సులలో మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించడంజరుగుతుందన్నారు. పినపాక నియోజకవర్గం పరిధిలోని నిరుద్యోగ యువత ఇటువంటి శిక్షణను సద్వినియోగం చేసుక 18 నుంచి 35 సంవత్సరాల వయసు కలిగి ఉండి పదవ తరగతి ఉత్తీర్ణై ఉండాలన్నారు. ప్రవేశం పొందగూరువారు పదో తరగతి మెమో, ఆధార్ కార్డు, పాస్ ఫోటోలతో మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో సంప్రదించాలని ఆయన తెలిపారు. మార్చి నెల నుంచి మొదటి బ్యాచ్ ప్రారంభం కానున్నట్లు, పూర్తి వివరాలకు 9989 637594, 9492959511 ,9390895580లకు ఫోన్ చేసి తెలుసుకోవాలని ఆయన తెలిపారు.




## ఉపాధి హామీ పనిముట్లు పంపిణీ

**అశ్వాపురం, ప్రభాతవార్త ఫిబ్రవరి 26:**



మల్లెల మడుగు గ్రామపంచాయతీలో ఉపాధి హామీ కూలీలకు సర్పంచ్ మచ్చా నరసింహారావు గడ్డపారలు, తట్టలు వంటి పనిముట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ గాడిద మహేష్ పాలకవర్గ సభ్యులు దండి రాములు పంచాయతీ గ్రామ కార్యదర్శి జ్యోతి రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ అమృత ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## గుగులోత్ వీరన్నను పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఫిబ్రవరి 26;** రామచంద్రాపురం గ్రామ



పంచాయతీ సత్యనారాయణపురం కాలనీకి చెందిన గుగులోత్ వీరన్న అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న పినపాక పాయం వెంకటేశ్వర్లు రామచంద్రపురం పర్యటనకు వచ్చిన సందర్భంగా వారి నివాసానికి వెళ్లి వీరన్న పరామర్శించారు. వీరన్న ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అవసరమైన వైద్యసహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ముస్లింలకు అత్యంత పవిత్రమైన మాసం

- పినపాక ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాత వార్త, ఫిబ్రవరి 26:**
ప్రపంచ వ్యాప్తంగా ముస్లిం సోదరులు జరుపుకొనే ప్రధాన పండుగల్లో ఈదుల్ ఫిత్ర్ (రంజాన్) పండుగకు అత్యంత ప్రాముఖ్యత ఉందని, ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని ఈ మాసం అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలం కూనవరం గ్రామంలోని మజీద్ఏ బిలాల్ కమిటీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందులో పాల్గొని మాట్లాడారు. రంజాన్ మాసం సహనం, సేవా భావం, దయ, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని అని అన్నారు. అన్ని మతాల ప్రజలు ఐక్యంగా జీవించడం సమాజ అభివృద్ధికి అవసరమని అన్నారు. తొలుత ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ఎబిలాల్ కమిటీ సభ్యులు, స్థానిక ముస్లిం పెద్దలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**టేకులపల్లి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**

టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్ రైతు వేదికలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కళ్యాణ లక్ష్మి ్మ చెక్కుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి ్మ ఒక వరం అని నిరుపేదల తల్లిదండ్రులకు లక్ష రూపాయల చెక్కు అందడంతో వారికి ఆసరా అవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోరం ఉమా సురేందర్, తహసిల్దార్ వీరభద్రం, కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవా నాయక్, స్థానిక సర్పంచ్ పులబంతి కోయగూడెం సర్పంచ్ సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో సాముహిక శ్రీమంతాలు

**- చిన్నారులకు అక్షరాభ్యాసం**

**- పాల్గొన్న టేకులపల్లి సర్పంచ్ బోడా బాలు నాయక్**

**టేకులపల్లి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**

టేకులపల్లి మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ మహిళలకు సాముహిక శ్రీమంతాలు చిన్నారులకు అక్షరాభ్యాసం ఈ కార్యక్రమంలో టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు నాయక్ తన సతీమణి తో కలిసి పాల్గొన్నారు అంగన్వాడి సూపర్వైజర్ కే అనురాధ ఆధ్వర్యంలో ఆరుగురు గర్భిణీ మహిళా మణులకు ఐదుగురు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి విద్యాబుద్ధులకు శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా టేకులపల్లి సర్పంచ్ బాలు నాయక్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి అంటే కేవలం రోడ్లు డ్రైనేజీలు లే కాదని తల్లులు పిల్లల ఆరోగ్యం చదువు కూడా అభివృద్ధిలో భాగమేనని తెలిపారు.



## సంత్ సేవాలాల్ జయంతి ముగింపు వేడుక పోస్టర్ ఆవిష్కరణ

**టేకులపల్లి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**

టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్ రైతు వేదికలో లంబాడాల ఆరాధ్య దైవం శ్రీ సంతు సేవలల్ మహారాజ్ జయంతి ముగింపు వేడుకల పోస్టర్లను ఆవిష్కరించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ... బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవలల్ మహారాజ్ 287వ జయంతి ముగింపు వేడుకలను ఈనెల 28న నిర్వహించడం శోభాయాత్ర మహ భోగ్ బండారో సద్భవన్ సభ అధికారికంగా సింగరేణి గ్రౌండ్ ఇల్లందులోని నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని సమాజ హితం కోసం ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమని కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోరం ఉమా సురేందర్, మండల అధ్యక్షులు దేవా నాయక్, సర్పంచ్ పుల బంతి, సుభాష్ చంద్రబోస్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజారంజితం.. ఇందిరమ్మ రాజ్యం

**- లక్ష్యం ఒక్కటే.. పేదవాడికి సొంతగూడు**

**- ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆశాభావం**

**ఇల్లందు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**

పేదల కళ సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష ్యమని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల వల్ల లబ్ధిదారులల్లో సంతోషం వ్యక్తమవుతుందని తెలిపారు. ప్రజల ఆశీర్వాదాలతో కొలువుతీరిన ప్రజా ప్రభుత్వం మాటలతో కాలయాపన చేయకుండా చేతల్లో ప్రతి ఒక్క హామీని చేసి చూపించడం జరుగుతుందన్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో మరో మూడు దఫాలు ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రాచకొండ సత్యవతి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మెన్ పెండేల రాజు, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, కౌన్సిలర్లు పాబోలు స్వాతి, సైదుమియా, అజ్మీర వంశీ, రాధ కమల్ కోరి, గొపగాని రాజు, రేఖ స్వరూప రవిశంకర్, గందె పద్మ సదానందం, మెరుగు కార్తీక్, రంప రమ్య జాన్సన్, నీరుడు ఉపేంద్ర శివలాల్, సోనిభాయ్ సుదర్శన్ కోరి, యండి జాఫర్, నీలపు రమేష్, కొర్లపాటి కిరణ్, సిహెచ్ శృతి రమేష్, స్థానిక నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పందిళ్ళ వెంకటేశ్వర్లు, మేకల మల్లేష్ యాదవ్, పల్లెర్ల చంద్రశేఖర్, గంజి శంకర్, జగన్నాథం, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





## పౌష్టికాహారంతోనే గర్భిణీలకు మేలు

**- శ్రీమంతాల కార్యక్రమంలో సూపర్వైజర్ స్వప్న**

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 26:**

అంగన్వాడీ కేంద్రాలలో ఇస్తున్న పౌష్టిక ఆహారం క్రమం తప్పకుండా తీసుకోవడం వలన గర్భిణీలకు ఎంతో మేలు జరుగుతుందని ఐసిడిఎస్ అశ్వాపురం సెక్టార్ సూపర్వైజర్ స్వప్న అన్నారు. గురువారం సెక్టార్ లోని చంద్రబాబు నగర్ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన శ్రీమంతాల కార్యక్రమంలో ఆమె పాల్గొని గర్భిణీలకు శ్రీమంతాలను చేశారు. ఈ సందర్భంగా గర్భవతులు తీసుకోవలసిన వివిధ రకాల పౌష్టికాహారాలను అంగన్వాడి టీచర్ కే జ్యోతి ప్రదర్శనగా ఉంచారు. అనంతరం గర్భవతులకు శ్రీమంతాలను చేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ గర్భిణీలు అంగన్వాడీ కేంద్రాలకు విధిగా హాజరవుతూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. అదేవిధంగా కేంద్రాలలోని టీచర్లు ఇస్తున్న సలహాలు సూచనలు పాటిస్తూ జాగ్రత్తలు తీసుకొని సుఖప్రస్తావానికి బాటలు వేసుకోవాలి అన్నారు. గర్భస్థ సమయంలో పౌష్టికాహార లోపం జరిగితే గర్భిణీలు ఇబ్బందులు పడే పరిస్థితులు ఎదురవుతాయన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు మెరుగైన పౌష్టికాహారాన్ని అలాగే ఆరోగ్య లక్ష్మి ్మ పథకం ద్వారా కేంద్రాలలో పప్పు ఆకుకూరలతో కూడిన భోజనంతోపాటు పాలు, గుడ్లను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లగూడెం పంచాయతీ కార్యదర్శి శ్రావ్య, వార్డు సభ్యురాలు రాజేశ్వరి, ఆశ కార్యకర్త పాల్గొన్నారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## రైతుల కష్టాలు తీర్చేందుకే ఫర్టిలైజర్ బుకింగ్ యాప్

**- జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు**

**ఇల్లందు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**



గత వానకాలం సీజన్ లో పిఎసిఎస్ ఎరువుల విక్రయ గోదాం వద్ద రైతులు లైన్లు కట్టి బాగా ఇబ్బంది పడ్డారని, దానిని దృష్టిలో పెట్టుకొని ఉన్నతాధికారులు అలోచించి ఈ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ను తీసుకురావడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి వేల్పుల బాబురావు అన్నారు. గురువారం ఇల్లందు మార్కెట్ యార్డ్ లో గల ఎరువులు విక్రయ గోదామును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఫర్టిలైజర్ యాప్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విజయవంతంగా అమలవుతుందని పేర్కొన్నారు. రైతులందరూ యూరియా విక్రయాలను యూరియా యాప్ ద్వారా చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో 24,516 యూరియా బుకింగ్స్ జరిగాయని, 1,45,000 యూరియా బ్యాగులను రైతులకు అందించామని తెలిపారు. పట్టాలేని రైతులు, కౌలుదార్ రైతులకు కూడా యూరియా యాప్ ద్వారా యూరియా అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి సతీష్, ఏఈఓ బి సుమన్, రైతులు పాల్గొన్నారు.



## వార్డు సమస్యల పరిష్కారమే నా లక్ష్యం

**- ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర**

**ఇల్లందు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**

మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ తెలిపారు. గురువారం మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ విస్తృతంగా పర్యటించారు. సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య నేతృత్వంలో ఇల్లందు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. వార్డులో మంచినీరు, డ్రైనేజీ, వీధిలైట్ల సమస్య లేకుండా ముందస్తు జాగ్రత్తలు వహించాలని సూచించారు. వార్డుల్లో ఏమైనా సమస్యలు ఉంటే ఆయా వార్డు కౌన్సిలర్లు తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ షేక్ సైదుమియా, నాయకులు మున్నా, మురళి, యాకుబ్ పాషా, ప్రవీణ్, మహేందర్ రెడ్డి, ఉపేందర్, కొండపల్లి సంపత్, దళిత రత్న మేకల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి తుమ్మలపై అనుచిత వ్యాఖ్యలు సహించం

**ఆఫ్ టైప్ మొక్కలను పెంచిన అధికారిని సస్పెండ్ చేయాలి**

**అధికారి తప్పులను మంత్రిపై రుద్దడం సరైనది కాదు**

**పామాయిల్ రైతులకు తుమ్మల జాతిపితే**

దమ్మపేట రూరల్ ప్రభాతవార్త



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై కొన్ని యూట్యూబ్ ఛానెల్స్ చేసిన దుష్ప్రచారాన్ని తెలంగాణ రాష్ట్ర పామాయిల్ రైతు సంఘం సంక్షేమ అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. గురువారం అల్లిపల్లిలోని ఆయన పామాయిల్ తోటలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం లో యూట్యూబ్ చానల్స్ పామాయిల్ రైతులకు మంత్రి తుమ్మల జాతిపిత అని చెప్పుకోవడం పై చేసిన వ్యాఖ్యలను తప్పు పట్టారు. పామాయిల్ విస్తీర్ణంపై దృష్టి పెడుతూ అశ్వరావుపేట, దమ్మపేట మండలాలను పామాయిల్ హబ్ గా మంత్రి తుమ్మల మార్చారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని పామాయిల్ హబ్ గా మార్చాలన్నదే ఆయన ధ్యాయమన్నారు. అటువంటి వ్యక్తిపై అవినీతి మరకలు దుష్ప్రచారాలు, చేయడం తగదన్నారు. 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో అవినీతి మచ్చలేని నాయకుడు మంత్రి తుమ్మల అన్నారు. పామాయిల్ రైతులకు మంత్రి తుమ్మల నిజంగా జాతిపిత అన్నారు. పామాయిల్ సాగుపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఉన్న ప్రత్యేక శ్రద్ధను ఏ రైతును అడిగిన గంటపదంగా చెబుతారని ఆలపాటి వివరించారు. ఆఫ్ టైప్ మొక్కల విషయంలో రైతులు నష్టపోయారని ఆయన దృష్టికి తను తీసుకువెళ్లానన్నారు. రైతన్నవాడు నష్టపోకూడదని నష్టపోయిన పామాయిల్ రైతులకు ఆఫ్ టైప్ మొక్కల స్థానంలో తిరిగి ఫ్రీగా పామాయిల్ మొక్కలను మంత్రి అందివ్వమనడం జరిగిందన్నారు. 2015 వ సంవత్సరం నుంచి 2020 వరకు ఆఫ్ టైప్ మొక్కలు వెలుగులోకి వచ్చేయ్ అన్నారు. మనము 79 లక్షల 80 వేల మొక్కలు ఆయిల్ ఫామ్ నర్సరీ నుంచి నాటడం జరిగిందన్నారు. అందులో 22,600, ఆఫ్ టైప్ మొక్కలు వెలుగులోకి వచ్చాయి. 2015, 2020 సంవత్సరంలో ఆఫ్ టైప్ మొక్కలపై అవినీతి జరిగిందని దీని మీద ఎంక్వయిరీ కూడా జరిగిందన్నారు. అవినీతి చేసిన అధికారిని సస్పెండ్ చేయకుండా ప్రమోషన్ల మీద ప్రమోషన్లు ఇవ్వడం కాదు సస్పెండ్ చేయాలని ఆలపాటి మంత్రిని డిమాండ్ చేశారు. 2017 నుంచి 20 వరకు మొక్కలు పెంచిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు . ఆ తర్వాత కాలంలో పెంచిన మొక్కలు తేడా ఎందుకు లేదని ప్రశ్నించారు. ఆఫ్ టైప్ మొక్కలపై సంబంధంలేని వ్యక్తి మంత్రి తుమ్మలపై అవినీతి ఆరోపణలు సరికాదన్నారు. రైతు అనేవాడు నష్టపోకూడదని నర్సరీలో ప్రాబ్లం జరగకూడదని యూనివర్సిటీ నుంచి సైంటిస్టును తీసుకొచ్చి మంచి విత్తనం తెప్పించి పద్ధతిగా పెంచి రైతుకు ఇవ్వాలన్నారు. ఆయిల్ ఫెడ్ మొక్క నేడు రైతుకు నమ్మకం అన్నారు. ఇకపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో కొయ్యల అచ్యుతరావు, కె.వి సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, కాసాని నాగప్రసాద్, ఎర్ర వసంతం, మన్యం అప్పారావు, లక్ష్మీనారాయణ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.




## నూతన ఎంఈఓగా జగపతి నియామకం

దమ్మపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:



మండలంలోని నాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులుగా పనిచేస్తున్న పి జగపతి దమ్మపేట మండల నూతన ఎంఈఓగానియామకం అయ్యారు. ఈ మేరకు గురువారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలోఎంఈఓగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. కాగా ఇప్పటి వరకూ ఎంఇఓగా పనిచేసిన కెలక్ష్మి కన్నా మండలంలో సీనియర్ అయిన జగపతి కి వరంగల్ ఆర్‌జెడి ఈ నూతన బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు జగపతి మాట్లాడుతూ మండలంలో విద్యా వ్యవస్థ పటిష్టతకు క షి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయ సంఘ నాయకులు నూతన ఎంఇఓను కలిసి శాలువాలతో సత్కరించి అభినందించారు.

# ఎమ్మెల్యే గారూ..పెదవాగుని బతికించండి ?- మీరిచ్చిన మాట నిలబెట్టుకోండి

**వేలాది కుటుంబాలకు అన్నంపెట్టండి**

**రింగ్‌బండ్ వల్ల రూ.3కోట్లు దండగ**

**ఇది రైతులు చేస్తున్న ఆరోపణ**

**ఒక్కపైసా విదల్చని ఆంధ్రా**

**విభజన చట్టపు వంతులతో తెలంగాణా**

**ఎపి ఇవ్వకున్నా బాగు చేస్తామన్న ఇరిగేషన్**

**మాట నెరవేరలేదు**

**అక్కరకు రాని జాతీయ ఎస్‌టి కమీషన్**

**శ్రమ**

**పోలవరం ముంపు వంకతో చేతులెత్తేసిన**

**పొరుగు పాలకులు**

**ఇక ఆశలన్నీ మంత్రి తుమ్మలపైనే**

అశ్వారావుపేట/ప్రభాతవార్త

వేలాది రైతు కుటుంబాలను బతికించిన "పెదవాగు ప్రాజెక్ట్" గోదాట్లో కలిసి ఈ జూలై వస్తే రెండేళ్లు పూర్తవుతుంది. 2024 జూలై 18 తెల్లారి 19 వతేదీవచ్చేసరికి, దివంగత ముఖ్యమంత్రి జలగం వెంగళరావు పుణ్యం కట్టుకుని కట్టించిన ఈ కల్పతరువు వరదపాలైంది. దీని బాగుచేత ఈరోజుకి జరగలేదు. ఇటు తెలంగాణా అటు ఆంధ్రా ఈ రెండు రాష్ట్రాలు.,ఎవరికివారు వంతులు వేసుకుంటూ కాలాన్ని సాగదీశారు. ఇకపై ఈ రిజర్వాయర్ తిరిగి రైతు చేతికి అందుతుందనే నమ్మకం పూర్తిగా పోయింది. దుర్ఘటన జరిగిన తొలినాళ్లలో నీటిపారుదల శాఖ నానా హంగామా చేసింది. ఇంకేముందీ.,ఇందుకు బాధ్యులైనవారిపై చర్యలు తీసుకుంటామంటూ పదే పదే ప్రకటనలిస్తూ.,ప్రజల ఆలోచనల్ని తాత్కాలికంగా మళ్ళించేందుకు తంటాలు పడ్డారు. చివరికి ఆయకట్టుకి మొండిచేయి చూపించారంతా. ఒకవేళ ఎవరినైనా బాధ్యుల్ని చేసి సస్పెండ్ చేస్తే మాత్రం ఆ అధికారులేంచేస్తారు. అసలు ముందునుంచే దీనిపట్ల నిర్లక్ష్యం వహించిన ఉన్నతస్థాయి అధికారులదే ఈ పాపమంతా. సరే దీన్నలా కాసేపు పక్కన పెడితే పెదవాగు సర్వనాశనమైన 2024 జూలై 18 నుంచి ఈరోజు దాకా రెండు తెలుగు రాష్ట్రాల నాయకులు, అధికారులు చెప్పిన మాటలు అన్నీ ఇన్నీకావు. వాటన్నింటినీ ఒక్కసారి సింహావలోకనం చేసుకుంటే ఈ జలనిధి దుస్థితి ఎంత దయనీయమో అర్ధమవుతుంది.

**ఎపి వాటా లేకున్నా ప్రాజెక్ట్ నిలబెడతామన్న ఇరిగేషన్**

ప్రాజెక్ట్ తెగిపోయిన ఐదవ రోజు అంటే 23.07.2024 తేదీన సిఈ శ్రీనివాసరెడ్డి, ఎస్ఈ శ్రీనివాసరెడ్డి, ఈఈ సురేష్‌కుమార్, జాతీయడ్యాం సేఫ్టీ అథారిటీ నుంచి హైలెవెల్ డెలిగేట్ ప్రమీల ల బృందం మందలపల్లిలో ప్రత్యేక సమావేశం పెట్టి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా వీరిని కలిసిన ప్రభాతవార్తతో ఇంజనీర్లు మాట్లాడుతూ.,ఆంధ్రా వాళ్ళు మరమ్మతులకోసం వారి వాటా ఇవ్వకున్నా తెలంగాణా నుంచే అవసరమైన సమస్త ఖర్చు పెట్టి పని పూర్తిచేస్తామన్నారు. అదేంటీ 85శాతం ఎపి ఇవ్వాలి కదా.,మరి అంత షేర్‌ని మనమెలా భరిస్తాం అంటూ ప్రభాతవార్త ఆనాడే ప్రశ్నించింది. పైగా ఈ ప్రాజెక్ట్‌కింద ఆంధ్రా వాళ్ళకి ఉన్న సాగు ప్రాంతమంతా 80శాతానికి పైగా పోలవరం ముంపులో కలుస్తున్నందున, ఈవంకతో అసలు ఆ రాష్ట్రం ఒక్కరూపాయి అయినా ఇస్తుందా అనే సంశయాన్నీ మేం వ్యక్తం చేయగా., ఈరోజున అదే నిజమైంది. ఒక్కపైసా ఎటునుంచీ రాలేదు. రింగ్‌బండ్ కోసం రూ.3కోట్ల చిల్లర వెచ్చించామని, దానికి ఇంతదాకా పాలనా అనుమతులే లేవని, ఇక బిల్లుల సంగతి సరేసరి అంటూ కాంగ్రెస్ లీడర్లు అప్పట్లో పెదవులు విరిచినా రహస్యంగా తెలుస్తున్నదేమమంటే ఈ డబ్బుని డ్రా చేసేశారట.

ఇదంతా గోదాట్లో పోసినట్లే. ఇందులో ఎవరెంత జేబులో వేసుకున్నారనేది అసందర్భం. సరే.,ఎపి ఇవ్వాల్సిన 85శాతం వాటా విషయంలో వాళ్ళసలు ముందుకే రావడంలేదు రారు కూడా. ఏడాది పాటు సాగిన తంతు ఈ విధంగా ఉంది. ఇందులో మన ఇంజనీర్ల చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదు. వీళ్ళు ఈరోజుకీ వాళ్ళ చేతుల్లో ఉన్నంతవరకూ శాయశక్తులా శ్రమిస్తునే ఉన్నారు. వీరి ఆశయం కార్యరూపందాల్చడానికి ఎన్నో సాంకేతిక అవరోధాలు.

**పాలకుల హడావిడే తప్ప పనులు శూన్యం**

ప్రాజెక్ట్ నాశనమైనరోజు మొదలు నిన్న మొన్నటిదాకా రెండు రాష్ట్రాల పాలకులు అధికారులూ ఎన్ని ఫీట్లు చేశారో చెప్పడానికి వీల్లేదు. రోజుకో టీం ఇక్కడికి రావడం.,ఇంకేముందీ రెండు రాష్ట్రాలూ కలిసికట్టుగా జట్టుకట్టి మరీ ఎన్నికోట్లు ఖర్చయినా పునరుద్ధరించేందుకు సాగించిన ప్రయత్నాలు కొలిక్కొరాలేదు. చూసేవాళ్ళకైతే అమ్మో ఇంకేముంది పనులు చకచకా జరిగిపోతాయనే భ్రమకలిగింది. పైసా ప్రయోజనం లేదు. ఇప్పుడున్న మూడు గేట్ల స్థానే మరో రెండు పెంచి మొత్తం ఐదు గేట్లు చేసిపారేస్తామన్నారు. వరదల్లో ధ్వంసమైన కరకట్టని, కాలువల్నీ పూర్తిస్థాయిలో సరిచేస్తామన్నారు. ఇందుకోసం రూ.100 కోట్ల అంచనాల్ని తెలంగాణా సిద్ధంచేసిందామధ్యన. ఎపి ముఖ్యమంత్రిని కలిసి ఇందులో రూ.85కోట్లు వాళ్ళిచ్చేలా ఒప్పించేస్తామని డబ్బా కొట్టుకున్నారు. ఈమధ్యలో మాజీ మంత్రి జలగం ప్రసాదరావు జోక్యంతో ఈఏడాది మార్చిలో జాతీయ ఎస్‌టి కమీషన్ వచ్చి పరిస్థితిని సమీక్షించింది. బిజెపి ఆధ్వర్యంలోనిది కదా, రెండు రాష్ట్రాలనూ సమన్వయపరుస్తారనే ఆశ అందరిలో కలిగింది. ఆ మేరకు ప్రయత్నం కొంత సఫలమై.,ఎపి తెలంగాణాలు ఏప్రిల్లో హైద్రాబాద్‌లో కలిసి కూర్చున్నాయి.

రూ.100 కోట్లయితే కుదరదు గానీ ఇంకో మాట చెప్పమన్నారు. ఈ ప్రతిపాదన మారిపోయింది. రూ.100 కోట్లతో బాగుచేతల్లా కేవలం గండి పూడ్చడానికే పరిమితమైంది. దీనికైతే కేవలం రూ.19.20 కోట్లు మాత్రమే సరిపోతుందని రెండు రాష్ట్రాల ప్రతినిధులూ వాంగ్మూలాలిచ్చారు. ఆ తర్వాత కథ మళ్లీ మొదటికొచ్చింది. ఎపి సర్కార్ పితలాటకం మొదలెట్టింది. ఇంజనీర్‌ఇన్ ఛీఫ్ వారి మెమో నెంబర్: డబ్ల్యుఆర్‌డి/35021/29/2017/ఐఎన్/ఇఎ/ తేది:08/5/2025 ద్వారా, ధవిళేశ్వరం సిఇ కి ఓ లేఖ పంపారు. "తెలంగాణా వారు పెదవాగు ప్రాజెక్ట్ గండి పూడ్చడానికి రూ.19.20 కోట్లు అంచనా అంటున్నారూ.,కేంద్ర జలవనరుల సంఘమేమో ఒకలక్షా నాల్గువేల క్యూసెక్కుల వరద వస్తుందని అంచనా వేశారన్నారూ.,

ఈ విషయాన్ని కొత్తగూడెం ఇరిగేషన్ వారే చెప్పారూ.,మరి అలాంటప్పుడు ఇప్పుడున్న మూడు గేట్లతో కేవలం గండి పూడిస్తే ప్రయోజనమేంటో పరిశీలించాలి" అంటూ మెలికేసిపారేశారు. పైగా ఎపి ఉన్నతాధికార్లు ఈ మెమోలో మరో అమాయకత్వాన్ని వెళ్ళబుచ్చారు. "ఈ 19.20 కోట్ల అంచనాలో ఎపి వాటా ఎంతో చెప్పలేదు" అంటూ సన్నాయినొక్కులు నొక్కారు. అదేంటీ స్టేట్‌బైఫరికేషన్ ఏక్ట్‌లోనే పెదవాగు షేర్ 85:15 నిష్పత్తితో ఉంది కదా. తెలియక అంటారో లేక వేళాకోళమో తెలియని దుస్థితి. దీంతో ఈ గండి పూడ్చే కార్యక్రమం కూడా లేదు. రూ.100 కోట్లతో పునరుద్ధరణ సంగతి దేవుడికెరుక.,రూ.19 కోట్ల పనికి కూడా ఠికాణా లేదు. పోనీ ఎపి ఇవ్వకున్నా తెలంగాణా పెట్టుకుంటుందా అంటే అదీ లేదు. వాళ్ళిస్తేనే తప్ప, వీళ్ళు ముందుకు రారు. ఇలా వంకలు పెట్టుకుంటూ ఇద్దరూ ముసుగుతన్ని పడుకున్నారు. పోలవరం ముంపులో మాకేం పని అనే అధికారిక గొణుగుళ్ళూ బయటికొస్తున్నాయి. ఇలా జరుగుతుందని ఆనాడే ప్రభాతవార్త చెప్పింది.

పొల్లుపోకుండా అదే జరిగింది. ఇక దీని భవిష్యత్తు ఎవరికీ అవసరం లేనట్లేఉంది. కేవలం మన తెలంగాణా భూభాగానికి సరిపడే బాగుచేసుకుని అతి తక్కువ ఖర్చుతో పబ్బం గడుపుకునేలా ఆలోచన చేద్దామంటూ రూ.3కోట్లతో రింగ్‌బండ్ అనే కంటితుడుపు చర్యకు బిల్లులు డ్రా అయినా సంపూర్ణ ఫలితం సాకారం కాలేదని రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తున్నది. మరి దీని భవిష్యతేంటో.

**ఆశలన్నీ మంత్రి తుమ్మల మీదే**

ఇదిలా ఉంటే మన వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఓవారం క్రితం ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసిన సందర్భంలో తిరిగి పెదవాగు పునరుద్ధరణ అంశం తెరముందుకొచ్చింది. 85శాతం వాటా వాళ్లతో ఇప్పించడానికి ఈయనవంతు కృషి ఈయన చేస్తున్నారు. నిజంగా చేయగలిగితే ఈ పుణ్యకార్యం ఒక్క తుమ్మల వల్లే అవుతుందనే ఆశ కూడా పెదవాగు ఆయకట్టు రైతుల్లో ఉంది. ఆ తర్వాత దైవేచ్ఛ.

**ఎంఎల్ఎ గారూ అన్నంపెట్టండి : రైతుల దీన విజ్ఞప్తి**

రైతు ప్రముఖులు పుట్టా సత్యం నేతృత్వంలో పెద్దఎత్తున ఆయకట్టు రైతాంగం ప్రభాతవార్తని కలిసి తమ దీన విజ్ఞప్తి బయటపెట్టింది. ప్రస్తుతం అధికారంలో ఉన్నది ఎంఎల్ఎ ఆదినారాయణ కాబట్టి.,నేరుగా ముఖ్యమంత్రిని కలిసి మాట్లాడే అవకాశం ఉంటుంది కాబట్టి, దీన్ని ఉద్ధరించాల్సిన నైతికత కూడా జారె పై ఉంది కాబట్టి ఇప్పుడైనా స్పందించి ఓ ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేస్తూ., వారంతా ఇంకో ఆసక్తికర విషయాన్ని కూడా ప్రస్తావించారు. అసలు మీవల్ల అవుతుందా లేదా ఒకవేళ కాకపోతే దాన్నయినా నిర్భయంగా నిస్సంకోచంగా రైతులందరినీ సమావేశపరచి "మావల్ల కావడం లేదు" అనయినా చెప్పేస్తే మేమంతా ఇక ఆశలు వదలుకుని ఆవైపు చూడబోమని, మా దురదృష్టం ఇంతేనని సరిపెట్టుకుంటామని మాట్లాడ్డం బాధకలిగిస్తున్నది.

# మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ను సన్మానించిన నంబూరి రామారావు

వైరా టౌన్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

వైరా మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీమతి డాక్టర్ కాపా చంద్రకళ డాక్టర్ కాపా మురళీకృష్ణను వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ను వైరా దాల్మిల్ అసోసియేషన్ సభ్యులు లయన్ నంబూరు రామారావు ఘనంగా సన్మానించారు వీరితో పాటుగా 20 వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి 2వార్డ్ కౌన్సిలర్ తిరుపతి శివకుమారి 5 వార్డ్ కౌన్సిలర్ కట్టా స్వరూప రాణి 9వ వార్డు కౌన్సిలర్ కట్ల సంతోష్ 12వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీతను13 వార్డ్ కౌన్సిలర్ ముళ్లపాటి విజయలక్ష్మి ఘనంగా



సన్మానించారు అనంతరం మిఠాయిలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు రీజన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్రరావు కొల్లా రాంబాబు కట్ల సురేష్ తాటి కొండ రాము నూకల ప్రసాదరావు చింతలపూడి వెంకటేశ్వరరావు నాళ్ళ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## మసీదుల మరమ్మతుల కోసం ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ను కలి సిన ముస్లిం సోదరులు.

ఏన్కూరు,ఫిబ్రవరి 26, ప్రభాత వార్త :



పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా..మసీదుల తాత్కాలిక మరమ్మత్తుల కో సం నిధులు మంజూరు చేయాలని కోరుతూ..ఏన్కూరు మండలంలోని ము స్లిం కమిటీ సభ్యులు భద్రాద్రి..కొత్తగూడెం జిల్లా స్వగృహంలో వైరా నియోజ కవర్గ శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ను కలిసి వినతి పత్రాన్ని అంద జేశారు. మండలంలో 9 మసీదుల్లో మూత్రశాలలు..మరుగుదొడ్లు మ రమ్మత్తు..తోపా టు రంగులు వేయుటకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చే యాలని ముస్లిం కమిటీ సభ్యులు ఆయనకు విజ్ఞప్తి చేశారు.ఒక్కో మసీదుకు సుమారు 50 వేలు రూపాయలు మంజూరు చేయాలని వారు కోరారు.ఈసం దర్భంగా మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ..మైనార్టీ శాఖ ద్వారా ని ధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.మాలోతు రాందా స్ నాయక్ ను కలిసిన వారిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చి రామ్ నాయక్,ముస్లిం మండల కమిటీ సభ్యులు నన్నే ఖాన్,గౌర్ ఖాన్,పటాన్ మజీద్ ఖాన్, షకీల్, శంషుద్దీన్, వహాబ్, సొందు, మైబెల్లి,పాషా,అ ఫ్జల్,మొలాలి,సైదా,షరీఫ్,తదితరులు పాల్గొన్నారు.

## వైరా ఏసిపి సారంగపాణిని మర్యాదపూర్వకంగా కలిసిన నంబూరి రామారావు తదితరులు

వైరా టౌన్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

వైరా ఏసిపి సారంగపాణిని వైరా ఆర్యవైశ్య నాయకులు నంబూరి రామారావు రిజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావు మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు... ఈ సందర్భంగా ఆయనకుపుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు... లయన్స్ క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు నాళ్ళనాగేశ్వరరావు అబ్బూరి రమేష్ వాసిరెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు



## పదో తరగతి విద్యార్థులకు ప్రోత్సాహం

వైరా రూరల్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



గన్నవరం వాస్తవ్యులు శ్రీ అన్నెం లక్ష్మయ్య సతీమణి అన్నెం కమలమ్మ జ్ఞాపకర్థం వారి కుమారుడు అన్నెం రవీంద్ర బాబు (యు.ఎస్.ఏ) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,గన్నవరం నుండి మార్చి2026 లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు వ్రాయబోయే విద్యార్థినీ విద్యార్థుల లో ప్రోత్సాహకం గా ప్రథమ మరియు ద్వితీయ స్థానాలు సాధించే వారికి ఒక్కొక్కరికి వరుసగా 3016/ 2016/ నగదు ప్రోత్సాహకాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీచావా శ్రీనివాసరావు కు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల సమక్షంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు , మరియు నగదు ప్రోత్సాహక కర్త మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు తమ యొక్క లక్ష్యాన్ని నిర్దేశించుకుని మంచి మార్కులుతో పదవ తరగతి ఉత్తీర్ణులైఅయ్యి జీవితంలో మంచి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని అభిలాషించారు

## తొర్లికొండ బిక్షం మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు

**జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,**

**బొంతు రాంబాబు**

కామేపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాత వార్త :



కామేపల్లి మండలం పింజర మడుగు గ్రామానికి చెందిన సిపియం సీనియర్ నాయకులు తొర్లికొండ బిక్షం మృతి తీరని లోటు అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. గురువారం కిన్నెర రామచంద్రయ్య అధ్యక్షతన నిర్వహించిన బిక్షం సంస్మరణ సభలో వారు పాల్గొని ప్రసంగించారు.చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.భిక్షం మరణం సిపిఎం పార్టీకే కాదు గ్రామానికి కూడా లోటు అని ఆయన బతికి ఉన్నంతకాలం ఎర్ర జెండా బిడ్డగా జీవించిన భిక్షం ఆదర్శ నాయకు డు అన్నారు.పాలకవర్గం అనుసరిస్తున్న విధానాలు మూలం గా ప్రజలు సమస్య లు పరిష్కారం కావడం లేదు అని అన్నా రు.సంక్షోభం లో ఉన్న రైతులకు అమెరికా, భారత్ ట్రేడ్ డీల్ మరణశాసనం అవు తుంది అని అన్నారు.ప్రకృతి నుండి ప్రజలు ఉచితం గా పొందే గాలి, నీరు వ్యాపార వస్తువులుగా పెట్టుబడిదారులు మార్పు చేసి లక్షల కోట్ల రూపాయలు దోపి డీ చేస్తున్నారు అని , దోపిడీ అణిచివేత లకు వ్యతిరేకంగా భిక్షం జీవిత కాలం పో రాటం చేశారు అని అన్నారు.ఈ సంద ర్భంగా సీనియర్ నాయకులు వింజం నాగభూషణం మాట్లాడుతూ బిక్షం 50 సంవత్సరాల కాలం నాటి నుండి అనేక పోరాట ఉద్యమాలలో పాల్గొని గ్రామాల్లో కూలిరెట్ల సమస్యలపై రైతాంగ సమస్య లపై అందర్నీ కలిపి ఉద్యమాలు నిర్వ హించే దాంట్లో కీలక పాత్ర పోషించారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, కొండ బోయిన నాగేశ్వరావు,సింగరేణి మండల కార్యదర్శి కె.నరేందర్,బాదావత్ శ్రీను, అ డప ఉపేందర్, దేగల రాంబాబు,సతీష్, గ్రామ పెద్దలు సైదులు,శాఖ సభ్యులు, వార్డు మెంబర్లు,గ్రామస్తులు,ఇతర పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల విందుగ ధ్వజస్తంభం ప్రతిష్ట

**మహా అన్నద్నా.పసుపు కుంకుమలతో గ్రా మహిళలు.**

**వేద పండితుల పురోహితులతో గురుపూజోత్సవం .**

**తండోపతండాలుగా భక్తజనం**

వైరా, రూరల్ ఫిబ్రవరి 26 ప్రభాత వార్త



వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో గురువారం అంగరంగ వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ట వేద పండితుల, పురోహితుల మంత్రోచ్ఛరణతో ప్రతిష్ట జరిగింది. ఈ ప్రతిష్టకు సిరిపురం భక్త ప్రజానికమే కాకుండ చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తండోపతండాలుగా వచ్చి వారి మొక్కులను తీర్చుకోవటం జరిగింది. దాదాపుగా 4000 వేల నుంచి 5 వేల దాకా భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమన్నారాయణ హనుమాన్ గోషాలను 23 గోవులతో సిరిపురంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గోశాల ఖమ్మం జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచి భారత్ కేంద్ర ప్రభుత్వం చే గుర్తింపు పొందిన గోశాలగా ఖ్యాతి నుంది. శ్రీమన్నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గో సంరక్షణ ధర్మ బద్ధకంగా ఉన్నదని శ్రీమన్నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం, కందిబండ కుటుంబ సభ్యులు, వైరా మండల అర్చకుల కమిటీ సభ్యులు, సిరిపురం గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, నేలకొండపల్లి మండలం మద్రాజుపల్లి సర్పంచ్ రావూరి కోటేశ్వరరావు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సాయిస్ఫూర్తి కి ఓణీల అలంకరణ వేడుక

వైరా టౌన్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

వైరాలోని కామిశెట్టి కళ్యాణమండపం నందు గురువారంసరిపుడి రాము మోనిక దంపతుల కుమార్తె సాయిస్ఫూర్తికి ఓణీ అలంకరణ వేడుక ఘనంగా నిర్వహించారు అతిథులు బంధువులు స్నేహితులు చిరంజీవి సాయిస్ఫూర్తిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ టి పి సి సి ప్రధానకార్యదర్శి కట్ల రంగారావు ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ తోటకూర శ్రీకాంత్ గంగవరపు కిషన్ రాయి కట్ల నాగరాజు కట్లశ్రీకాంత్ పోలూరి సైదులు పుప్పాల అనంతరామయ్య నల్లమోతు లక్ష్మీ మనారాయణ మాదినేని దుర్గా ప్రసాద్ సునీత దంపతులు మాదినేని లక్ష్మణరావు నాగరాణి దంపతులు వై బుచ్చి రామారావు శ్రీదేవి దంపతులు తాతయ్య నాయనమ్మ సరిపుడి నరసింహారావు లక్ష్మి అమ్మమ్మ పత్తిపాక లక్ష్మి తదితరులు ఆశీర్వదించారు



# ఉపాధి హామీ పథకం రద్దుకు ప్రధాని మోడీ కుట్ర...

## - ఉపాధి హామీని కాపాడుకునేందుకు కూలీలు

## పోరాటాలకు సిద్ధం కావాలి: సిపిఐ దండు

**సత్తుపల్లి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి ఉపాధి కూలీల పొట్ట కొట్టేందుకు ప్రధాని మోడీ బిజెపి ప్రభుత్వం కుట్రలు సాగిస్తుందని అందులో భాగంగా ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించి జి రామ్ జి పేరుతో ఉపాధి గ్యారెంటీని లేకుండా చేసేందుకు కుట్రలుచేస్తుందని దీన్ని కాపాడుకునేందుకు కూలీలు పోరాటానికిసిద్ధంగా ఉండాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ కూలీలకు పిలుపునిచ్చారు.సత్తుపల్లి లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2005లో వామపక్షాల సపోర్ట్ ఏర్పడిన యూపీఏ వన్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ చట్టం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఎన్డీఏ పథకాన్ని విచ్ఛిన్నం చేసి పథకంలో కూలీలకు ఉపయోగమున్న పని అడిగితే ఇచ్చే డిమాండ్ చట్టాన్ని పూర్తిగా మార్పు చేసి పని ఉంటే ఇస్తావని చట్టాన్ని తీసుకొచ్చారని దీని వల్ల ఉపాధి కూలీలు తీవ్రంగా నష్టపోతారని ఇప్పటికే ఉపాధి హామీ కూలీలకు ఐరిస్ ఫోటోలు పేరుతో రోజుకు రెండుసార్లు ఫోటోలు తీస్తున్నారని దీనివల్ల ఫోన్ సిగ్నల్స్




రానీదగ్గర కూలీలు చేసిన పనికి డబ్బులు రాక మాస్టర్లు లేక ఇబ్బంది పడుతున్నారని ఇంకా ఈ పథకానికి దేశవ్యాప్తంగా రెండు లక్షల 50 వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం 80 వేల కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారని దండు ఆరోపించారు. దేశవ్యాప్తంగా కూలీలను పనికి దూరం చేసి ఇబ్బంది పెట్టే కుట్రలకు పాల్పడుతున్నారని ముఖ్యంగా బిజెపి ప్రభుత్వం వచ్చాక ఈ పథకం నిర్వీర్యం చేసేందుకు ప్లాన్ ప్రకారం కుట్రజరుగుతుందని కరోనాకాలంలో కొట్లాదిమంది కూలీలకు అన్నం పెట్టి వేసవికాలంలో కూడా కూలీలు ఇబ్బంది పడకుండా పొట్ట గడుస్తున్నా ఈ పథకాన్ని నిర్వేదం చేసి కూలీల పొట్ట కొట్టేందుకు బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. అందులో భాగంగానే ఈ పథకంలో 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం కేటాయించాల్సి ఉండగా దాన్ని 60 శాతానికి కుదించి 40 శాతం రాష్ట్రాలపై భారం మోపారని దేశంలో ఉన్న పనులు మొత్తం రాష్ట్రాలకు వచ్చే పనులు సైతం దేశం కేంద్రం దగ్గర పెట్టుకొని ఉపాధి కూలీలకు ఇచ్చే డబ్బులు మాత్రం రాష్ట్రాలు ఇవ్వాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని దుర్మార్గమైన బిజెపి నరేంద్ర మోడీ కుట్రలను తిప్పి కొట్టి ఉపాధి కూలీలు ఐక్యంగా పోరాడి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధాతధంగా కొనసాగించే విధంగా పోరాటాలకు సిద్ధం కావాలని దండు పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహ ప్రవేశాల్లో పాల్గొన్న దయానంద్

**కల్లూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :**

కల్లూరు మున్సిపాలిటీ 9 వ వార్డులో గురువారం జరిగిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు కోలా రామారావు ఉషారాణి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పడమర లోకారం గ్రామంలో పలు కుటుంబాలను కలుసుకొని పరామర్శించారు. కడారి వెంకటేశ్వరరావు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వైరా వారి కుమారుడు వరుడు చి. శివరామకృష్ణ వివాహ వేడుక కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో , ఎంపీడీఓ, ప్రభుత్వ అధికారులు, కల్లూరు



మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ కోటేశ్వరి , కల్లూరు ఎఎంసి చైర్మన్ నీరజ చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, కళ్యాణ వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి, శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్స్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిలో పోస్ట్ ఆఫీస్ ఖాతా ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి

## - ఖమ్మం జిల్లా పోస్టల్ సూపరిండెంట్ వీరభద్ర స్వామి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

ప్రతి ఒక్క ఇంటిలో సభ్యులు పోస్టల్ శాఖలో ఖాతాను తెరవాలని ఇన్సూరెన్స్ కూడా కలిగి ఉండాలని ఖమ్మం జిల్లా పోస్టల్ శాఖ సూపరిండెంట్ వీరభద్ర స్వామి ప్రజలకు తెలిపారు గురువారం దుమ్ముగూడెం మండల పరిధిలోని సీతారాంపురం బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ నందు డి సి డి పి సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం డివిజన్ సూపరిటిండెంట్ వీరభద్ర స్వామి పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఒక పోస్ట్ ఆఫీస్ ఖాతా మరియు ఇన్సూరెన్స్ ఖాతా తెరవాలని ప్రజలకు పిలుపునిచ్చారు పోస్ట్ ఆఫీస్ లో అన్ని వర్గాల వారికి వివిధ రకాల పథకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారుఏ బ్యాంకు ఎకౌంటు నుంచి అయినా పోస్ట్ ఆఫీస్ ద్వారా ఎటువంటి అదనపు రుసుము చెల్లించకుండా డబ్బులు తీసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీతారాంపురం గ్రామ సర్పంచ్ పోడియం సుబ్బారావు మరియు రేగుబల్లి గ్రామ సర్పంచ్ పూనం విజయ్ కుమారి పాల్గొన్నారు ఇరువురు సర్పంచులు కూడా మన గ్రామంలో ఉన్న ప్రతి ఇంటింటికీ ఒక పోస్ట్ ఆఫీస్ ఖాతా తెరవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో భద్రాచలం నార్త్ సబ్ డివిజన్ ఏ ఎస్ పి సూర్య ప్రకాష్ రావు భద్రాచలం హెడ్ పోస్ట్ మాస్టర్ రామ్మోహన్ రావు ఐ పి పి బి మేనేజర్ సంజీవ్ ఎం ఓ సుధీర్ బి పి ఎం కోటా రెడ్డి జిడిఎస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# ఐటీసీ కార్మికుల నిరసనగళం

**సారపాక, ప్రభాతవార్త:**

సారపాక లోని ఐటీసీ కర్మాగారంలో గురువారం ఐఎన్టీయూసీ మిత్రపక్షాల ఆధ్వర్యంలో ఐటీసీ పిఎస్పీడీపీ కర్మాగారంలో నిరసన చేపట్టారు. 14వ వేతన ఒప్పందంలో 22000 వేల రూపాయలు ప్యాకేజీతో పాటు వేతనంతో కూడిన 100 మెడికల్. 12 లక్షల రిటర్మెంట్ బెనిఫిట్ సాధించాలని. 12 ఒప్పందంలో రాసిన విధంగా బదిలీ కార్మికులకు సీనియార్టీ ప్రకారం పర్మినెంట్ విధానం చేపట్టాలని చెబుతూ, 13వ వేతన ఒప్పందం పెండింగ్ సమస్యలపై నిరసిస్తూ కార్మికులు భారీ సంఖ్యలో ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఎన్టి యుసి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోనె రామారావు, యారం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ 14వ వేతన ఒప్పందం చర్చలు ప్రారంభించి నాలుగు నెలలు ముగుస్తున్నప్పటికీ ఇప్పటివరకు చర్చల సారాంశం తెలియచేకపోవటం శోచనీయమని కార్యవర్గాన్ని అడిగినప్పటికీ మాక్కూడా చెప్పట్లేదు అని చెప్పటం వేతన ఒప్పందం జరుగుతుందా లేదా అనేది అర్థం కాని పరిస్థితి అన్నారు. కార్యవర్గాన్ని గాలికి వదిలేసి చర్చలు ఎవరు జరుపుతున్నారని ప్రశ్నించారు అదేవిధంగా 13వ వేతన ఒప్పందాన్ని ఇన్ టైం అగ్రిమెంట్ అని చెప్పి ప్రస్తుత గుర్తింపు కార్మిక సంఘం 13 వేతన ఒప్పందంలో రాసుకున్న సమస్యలు ఇప్పటికీ పరిష్కరించకపోవటానికి వారి



అసమర్థకు నిదర్శనం అన్నారు. 14వ వేతన ఒప్పందం చర్చల సారాంశాన్ని తెలియజేయకపోవడానికి నిరసనగా ఐటిసి అడ్మిన్ బ్లాక్ ముందు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని గుర్తింపు సంఘానికి, యాజమాన్యానికి వ్యతిరేకంగా భారీ నినామాలతో నిరసన తెలియజేశారు. అదేవిధంగా రాసుకున్న ఎన్నో సమస్యలు పెండింగ్లో ఉన్నాయని, అవన్నీ త్వరితగతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల నివాసానికి నూతన క్వార్టర్స్ నిర్మాణం, కాంట్రాక్ట్ కార్మికులకు స్కిల్ మాట్రిక్స్ ఇలా పెండింగ్ సమస్యలు చాలా ఉన్నాయని, త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మొత్తం 30 అంశాలపై నినాదాలు చేస్తూ అధిక సంఖ్యలో కార్మికులు. కార్మిక నాయకులు కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.




# అయ్యప్ప దేవాలయంలో పూజలు చేసిన మున్సిపల్ చైర్ పర్సన్...

**సత్తుపల్లి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**



సత్తుపల్లి పట్టణ శివారు జేవిఆర్ పార్కు ఎదురుగా ఉన్న శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం ఉదయం అయ్యప్ప స్వామివారికి పంచామృత అభిషేకం పూజా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా బేగం, కమల్ పాషా దంపతులు, కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు హకీంపాష, విరివాడ నాగభూషణం హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ దోసపాటి అమరలింగేశ్వర రావు మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో సత్తుపల్లి పట్టణాన్ని అత్యంత సుందరంగా, అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఆలయ కమిటీ తరఫున చైర్పర్సన్ దంపతులను కౌన్సిలర్స్ ని స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించడమైనది. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ గౌరవాధ్యక్షులు శ్రీ ద్రోణంరాజు మల్లికార్జున శర్మ, కోశాధికారి గుండు ఉమామహేశ్వరరావు ఉపాధ్యక్షులు దురిసేటి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి పోలిశెట్టి శ్రీ శివకుమార్ నడిపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు..

# కల్లూరులో ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కి ఘన సన్మానం

## - కాటేపల్లి కిరణ్ కుమార్ నివాసంలో ఆత్మీయ భేటీ

**కల్లూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ నాయకులు ఆర్యవైశ్య సంఘ ప్రతినిధి కాటేపల్లి కిరణ్ కుమార్ నివాస గృహంలో వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్ కి ఆత్మీయ భేటీ గురువారం జరిగింది. వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ కల్లూరులో జరిగిన ఒక వివాహ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఆర్యవైశ్య సంఘ ప్రతినిధి కాటేపల్లి కిరణ్ కుమార్ నివాసానికి వెళ్లి ఆత్మీయంగా కలుసుకున్నారు. గత లోక్‌సభ ఎన్నికల సమయంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభిమాన శిష్యుడిగా, ఏన్కూరు మండల ఇన్‌చార్జిగా పనిచేసిన కాటేపల్లి కిరణ్ కుమార్ సేవలను ఎమ్మెల్యే గుర్తుచేసుకున్నారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కలిసి చేసిన కృషిని స్మరించుకుంటూ కల్లూరుకు వచ్చిన సందర్భంగా ప్రత్యేకంగా ఇంటికి వెళ్లి కలుసుకోవడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా కాటేపల్లి కిరణ్ కుమార్, ఆయన అనుచరులు ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌ను పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఏ సందర్భంలోనైనా తప్పకుండా కిరణ్ కు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ భేటీ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి నాయకులు ఐక్యత ప్రతిబింబించింది. ఈ కార్యక్రమంలో ఏన్కూరు ఏఎంసీ చైర్మన్ గుగులోతు లచ్చిరాం, మండల అధ్యక్షులు స్వర్ణ నరేంద్ర, ప్రముఖ కాంట్రాక్టర్ అనివిరెడ్డి గుగులోత్ ప్రసాద్, మాజీ వార్డు సభ్యులు అఫ్రోజ్, చందు నాయక్, మోటమర్రి ప్రభాకర్, మోటమర్రి శ్రీను సమీర్ లక్ష్మారెడ్డి, నాగిరెడ్డి, కాటేపల్లి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచాలి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల హాజరు శాతంను పెంచాలని జిల్లా పరిషత్ సీఈవో దీక్షా రైనా వెల్లడించారు. గురువారం చెరువుమాధారం, రాజేశ్వరపురం ప్రభుత్వ పాఠశాలలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. తొలుత ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశమైయ్యారు. ఈసీఆర్ కార్యాక్రమాల పై ఆమె సమీక్షించారు. చెరువుమాధారం పాఠశాలలో తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ఆమె మాట్లాడారు. విద్యార్థుల ప్రగతిని తెలుసుకునేందుకు టీచర్ గా మారారు. బోర్డు పై అక్షరాలను వ్రాసి విద్యార్థులతో చదివించారు. పదాలు, వాక్యాలను చదివించారు. వారితో పాటే నేల పై కూర్చొని విద్యార్థుల నోట్ పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థుల సమాధానాలకు మెచ్చుకుని వారికి చాక్లెట్స్ ను అందించారు. ఈ సందర్భంగా సీఈవో దీక్షా రైనా మాట్లాడుతూ ఈసీఆర్ కార్యాక్రమాల అమలు పై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ప్రభుత్వ విద్య పట్ల నమ్మకం కలిగేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విధుల పట్ల ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మోహనరావు ను సన్మానిస్తున్న అధికారులు.



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి మండల తహశీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు వెల్లడించారు. కట్టుకాచారం ప్రభుత్వ పాఠశాలకు వాటర్ కూలర్, గ్యాస్ స్టవ్ ను దాతలు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ నెల్లూరి మోహనరావు, ఏటుకూరి చిన్న పుల్లయ్య అందించారు. ఈ మేరకు గురువారం వాటిని నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈసందర్భంగా మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతంలో స్థానికులు భాగస్వామ్యం కావటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రవేట్ కు దీటుగా ప్రభుత్వం పాఠశాలలో సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ముందుకు వచ్చిన దాతలు పంచాయతీ ఉప సర్పంచ్ నెల్లూరి మోహనరావు, ఏటుకూరి చిన్న పుల్లయ్య లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు, గ్రామ సర్పంచ్ సైదులు, ఉప సర్పంచ్ మోహనరావు, గ్రామ పెద్దలు కోటి శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామదాసు, ఉపాధ్యాయులు ఇటిక్యాల సురేష్ కుమార్, నారాయణ, అంగన్వాడీ టీచర్ కుమారి, ఆయా భవాని, కార్యదర్శి కిశోర్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.




## కళ్యాణ చెక్కు పంపిణీ



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:**

ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం కానుక కొండంత అండగా నిలుస్తోందని నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం నందు రాజారాంపేట గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు బండ్ల యామినికి మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కును ఆమె తల్లి బండ్ల తిరుపతమ్మకు మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, రాజారాంపేట గ్రామ సర్పంచ్ రాయపూడి రామారావు అందజేశారు. ఈ సందర్భంగా రాజారాంపేట సర్పంచ్ రాయపూడి రామారావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఆడబిడ్డల పెళ్లిళ్ల తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆర్థిక సాయాన్ని అందిస్తోందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. సకాలంలో చెక్కు మంజూరు కావడం పట్ల లబ్ధిదారుల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ ఆలస్యం మధుసూదనరావు, రమాదేవి, మండల కాంగ్రెస్ నాయకులు చిట్టూరి అచ్చయ్య, బండ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## 14వ వార్డు సమస్యలపై కమీషనర్‌కు వినతి



**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డులో ధీర్ఘకాలిక సమస్యలపైమున్సిపల్ కమిషనర్ నాగరాజుకు వినతిపత్రం అందించారు. బుధవారం ఆయ ప్రాంతాల్లో స్థానిక వార్డు కౌన్సిలర్ భూక్యా ఉదయజ్యోతి తో కలిసి కమీషనర్నాగరాజు పర్యటించి స్థానికంగా ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రశాంతి నగర్ లోని మిషన్ భగీరథ నీటి ట్యాంక్ ఎంతోకాలంగా నిరూపయోగంగా ఉండటంతో ఆ ప్రాంత వాసులకు ఎండాకాలంలో మంచినీటి సమస్య ఉందని వెంటనేపరిస్కారం అందించాలని ఆ ప్రాంత వాసులు కోరడంతో సానుకూలంగా స్పందించిమిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరానికి కృషి చేస్తాననిఅలాగే పల్లె దావఖానాలో సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా మారుతినగర్‌లో వీధి దీపాలు, సీసీ రోడ్లు, స్కూల్ లోపారిశుధ్యం, అంగన్వాడీ స్కూల్ లో సిబ్బందితో మాట్లాడి స్కూల్ వాతావరణంఎప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని అదేశాలు ఇచ్చారు. అవసరం అయిన ప్రాంతాల్లోకరెంట్ స్థంబాలు ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తామని కౌన్సిలర్ భూక్యాఉదయజ్యోతికి హామీ ఇచ్చారు. కౌన్సిలర్ ఉదయజ్యోతి మాట్లాడుతూ 14 వ వార్డుఅభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని వార్డులో అంతర్గత రహదారులు కాని, వీధి దీపాలు కాని, డ్రైనేజీల నుండి మురుగునీరు రోడ్ల పైకి రాకుండా శుభ్ర చేపిస్తూ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంత ఇంటి కల సాకారం



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:**

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం తో పేదల సొంతింటి కల సాకారం చేస్తోందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వెల్లడించారు. గురువారం బుద్ధారం గ్రామం నందు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పర్వతు కనకయ్య దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పర్వతు కనకయ్య దంపతులకు వారు నూతన పట్టు వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారుడి ఇంట్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యంతో వారు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, మండల కాంగ్రెస్ నాయకులు ఆరెకట్ల గురవయ్య, బుద్ధారం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్యా చిన్న నాయక్, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు, షేక్ లాలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాయిగూడెంలో జాతీయసేవా శిబిరం

**అశ్వారావుపేట అర్బన్, ప్రభాతవార్త:**

స్థానిక వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో మండల పరిధిలోని మల్లాయిగూడెం గ్రామం లో జాతీయ సేవా పథకంలో భాగంగా బుధవారం ఎనఎసఎస్ ప్రత్యేక శిబిరంను ఏర్పాటుచేశారు. వారం రోజులు పాటు నిర్వహించనున్న ఈ శిబిరాన్ని వ్యవసాయ కళాశాలఅసోసియేట్ డీన్ డాక్టర్ జె హేమంత కుమార్, గ్రామ సర్పంచ్ సంగం వెంకటమ్మలుజెండాను ఎగురవేసి ఎగ్జిబిషన్ స్టాల్స్ ను ప్రారంభించారు. ఈ



కార్యక్రమంలోవిద్యార్థులతో పాటు వాసన్ టీమ్ మరియు జీవ రైతులు స్టాల్స్ ను ఎర్పాటుచేశారు. ఈ సందర్భంగా డీన్ హేమంత్‌కుమార్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ కావున ప్రతీ ఒక్క విద్యార్థి స్వచ్ఛంద సేవకులపై సమాజానికి తిరిగి ఇవ్వడానికి ఆలోచించాలని, రైతులతో విజ్ఞానాన్ని పంచుకోవాలని అన్నారు. మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా రైతులు శాస్త్రవేత్తల ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ రాంప్రసాద్, జంబమ్మ, నీలిమ, శ్రావణ్, కేవీకే భద్రాద్రి కొత్తగూడెం శాస్త్రవేత్త డాక్టర్ హేమ శరత్ చంద్ర పాల్గొనిరైతుల సమస్యలకు పరిష్కారాలను అందించారు. అలాగే ఈ కార్యక్రమంలో ఏఈఓలురవిందర్, సతీష్, షకీరా బాను, హెచఇఓ ఈశ్వర్‌లు పాల్గొని రైతులకు వ్యవసాయ పరికరాల సబ్సిడీ, రైతు నమోదు గురించి సమాచారం అందించారు. వారం రోజుల ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ప్రజలను కోరారు.

## హెల్మెట్ వినియోగంపై అవగాహన



**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**

ఎరైవ్ ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహన దారులకుహెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు. పట్టణంలో జరిగిన కార్యక్రమంలో సిఐ నాగరాజు మాట్లాడుతూ ద్విచక్రవాహనం నడిపే వ్యక్తితో పాటు వెనకాల కూర్చొన్నవారు 4 సంవత్సరాలు దాటిని ప్రతీ ఒక్కరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. కావున ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలుపాటించాలని, సురక్షితంగా ప్రయాణాలు చేయాలని, మన ప్రాణాలుపోగొట్టుకోవద్దు, ఇతర ప్రాణాలు తీయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎసఐ యయాతి రాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:**

అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను పోలీస్‌లు గురువారం పట్టుకున్నారు. పోలీస్‌లు వాహన తనిఖీలు చేస్తుండగా అనుమానస్పదంగా తరలిస్తున్న టిప్పర్‌ను పరిశీలించగా అనుమతులు లేకుండా ఆంధ్రా నుండి తెలంగాణ



ప్రాంతంకు తీసుకు వస్తున్నట్లు గుర్తించారు. టిప్పర్‌ను స్వాధీనం చేసుకొని మైనింగ్ డిపార్ట్‌మెంట్‌కు స్వాధీనం చేశారు.

# వెలుగుమట్ల బాధితులకు ఎంపీ రవిచంద్ర భోజనాలు





**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** ఖమ్మం నగర శివారు వెలుగు మట్లలోని భూదాన్ బోర్డ్ భూమిలో ప్రభుత్వం తొలగించిన గుడిసెలు, నిరాశ్రాయులైన బాధితుల పరామర్శ కు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఖమ్మం పర్యటనకు విచ్చేశారు. యువనేత కేటీఆర్ కు తమ గోడు వెళ్లబోసుకునేందుకు.. తమకు జరిగిన అన్యాయాన్ని వివరించేందుకు వెలుగుమట్ల లో నిరాశ్రయులైన బాధితులు తమ గుడిసెల వద్దకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కేటీఆర్ పర్యటన లో స్వల్ప ఆలస్యం అవ్వడంతో బాధితులంతా ఆకలి, దప్పికతో అలమటిస్తున్నారు. పరిస్థితిని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అప్పటికప్పుడు సుమారు 600 మంది బాధితులకు భోజనాలు, మంచినీటి సదుపాయం కల్పించారు. సర్వం కోల్పోయి నిరాశ్రయులైన బాధితులు భోజనాలు లేక అలమటిస్తున్న తరుణంలో ఘటనా స్థలిలో భోజనాలు ఏర్పాటు చేసిన ఎంపీ రవిచంద్రకు ఋణపడి ఉంటామని బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సమయపాలన మాయం.. ప్రజల నమ్మకానికి గాయం

- ఫీల్డ్ పేరుతో ఫీలవుతున్న సామాన్యుడు
- సంతకం పెడతారు.. సీటు ఖాళీ పెడతారు!
- అప్‌అండ్‌డౌన్ అధికారుల డౌన్ సర్వీస్
- ఐదు కాకముందే ఆఫీస్‌కి తాళం..
- ప్రజల పనులకు మంగళం
- హెచ్‌ఆర్ అలవెన్స్ జేబులోకీ.. జవాబుదారీతనం గాలిలోకీ
- పెండింగ్ ఫైళ్ల పర్వతం.. బాధల బారిన ప్రజలు
- బయోమెట్రిక్ దారి.. బాధ్యతకు చవితి చుక్క?

**ఇల్లందు, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త):**
ప్రభుత్వ ఉద్యోగం అంటే బాధ్యత. కానీ ఇల్లందు మండలంలోని అనేక శాఖల్లో అది ఇప్పుడు "సౌకర్యం"గా మారిందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. సమయపాలన పాటించాల్సిన అధికారులు, ఉపాధ్యాయులు ఉదయం 10:30కి కార్యాలయాల్లో ఉండాల్సి ఉండగా.. 11 దాటినా కుర్చీలు ఖాళీగానే కనిపిస్తున్నాయంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## - స్థానికంగా ఉండరు.. ప్రజలకు అందుబాటులో ఉండరు!

నిబంధనల ప్రకారం హెడ్ క్వార్టర్స్‌లో నివాసం ఉండాల్సిన అధికారులు ఖమ్మం, వరంగల్, కొత్తగూడెం వంటి నగరాల నుంచి అప్‌అండ్‌డౌన్ చేస్తూ కార్యాలయ సమయాన్ని రోడ్లపైనే గడుపుతున్నారు. ఉదయం ఆలస్యంగా వచ్చి, సాయంత్రం 5 గంటలు కాకముందే హడావుడిగా తాళాలు వేసి వెళ్లిపోతున్న దృశ్యాలు సాధారణమైపోయాయి.

## - "ఫీల్డ్ విజిట్".. బాధ్యతకు బదులు సాకు!

సామాన్యుడు వందల రూపాయలు ఖర్చు చేసి కార్యాలయానికి వస్తే వినిపించే సమాధానం ఒక్కటే "సారు ఫీల్డ్‌కి వెళ్లారు."నిబంధనల ప్రకారం ముందుగా రిజిస్టర్‌లో సంతకం చేసి, అర్జీలను పరిశీలించి, అవసరమైతేనే క్షేత్రస్థాయికి వెళ్లాలి. కానీ ఇక్కడ "ఫీల్డ్" అనేది బాధ్యత నుంచి తప్పించుకునే బ్రహ్మాస్త్రంగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## - 17 ప్రధాన శాఖల్లో గైర్హాజరు హాట్ టాపిక్

ప్రజలతో నేరుగా సంబంధం ఉన్న రెవిన్యూ, ఎంపీడీఓ, మున్సిపల్, సబ్ రిజిస్ట్రార్, లేబర్, వెల్ఫేర్ తదితర 17 కీలక శాఖల్లో అధికారుల గైర్హాజరు కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని స్థానికులు చెబుతున్నారు. ఐ తీ, ఇరిగేషన్, వ్యవసాయ శాఖలూ ఇందుకు మినహాయింపు కావడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కార్యాలయంలో ఉన్న కొద్దిసేపు కూడా సామాన్యుడి గోడు వినకుండా "పైరవీకారుల"తోనే కాలక్షేపం చేస్తున్నారన్నది బహిరంగ రహస్యం అంటున్నారు.




## - విద్యార్థుల భవిష్యత్తుపై మబ్బులు

ఉపాధ్యాయులు కూడా ఇదే బాట పట్టడంతో ప్రభుత్వ పాఠశాలల్లో బోధన వ్యవస్థ దెబ్బతింటోందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమయానికి రాని గురువులు, మధ్యలో వెళ్లిపోయే పరిస్థితులు విద్యార్థుల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయంటున్నారు.

## - హెచ్‌ఆర్ అలవెన్స్ తీసుకుంటారు.. న్యాయం చేయరు!

ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసే అధికారులకు ప్రభుత్వం హెచ్‌ఆర్ అలవెన్స్ అందిస్తోంది. కానీ స్థానికంగా ఉండకుండా, కేవలం అలవెన్స్ తీసుకుంటూ విధులకు నిర్లక్ష్యం చూపడం సమంజసం కాదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు."వేలాది రూపాయల జీతం సమయానికి వస్తుంది.. కానీ అధికారులు ఎందుకు సమయానికి రారు?" అన్నది ప్రజల ప్రశ్న.

## - ఏజెంట్ల రాజ్యం?

కొంతమంది అధికారులు(వెలుగునిచ్చే భానుడు) తమ ఏజెంట్ల ద్వారా నెట్ సెంటర్లు, మొబైల్ షాపులు, చెట్టు కింద డబ్బులు వసూలు చేసి సంతకాలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## - బయోమెట్రిక్‌తోనే పరిష్కారమా?

సమస్యకు శాశ్వత పరిష్కారంగా అన్ని శాఖల్లో బయోమెట్రిక్, ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ విధానం అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. సమయానికి హాజరు, ప్రజలకు అందుబాటు ఈ రెండింటినీ కచ్చితంగా అమలు చేస్తేనే ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందంటున్నారు.

***"బాధ్యత మరచిన ఉద్యోగి – సమాజానికి శాపం***
***ప్రజల సేవలో తరించని పదవి – వ్యర్థమైన భారము"***

ప్రజాస్వామ్యంలో అధికారుల నిర్లక్ష్యం ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమయపాలన, జవాబుదారీతనంపై కఠిన చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్ కౌంటర్

- ఇద్దరు మావోయిస్టులు మృతి

**చర్ల, ఫిబ్రవరి26,( ప్రభాతవార్త ) :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. ఘటనా స్థలం నుండి భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. జంగ్లా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంద్రావతి నది ప్రాంత అటవి ప్రదేశంలో మావోయిస్టులు ఉన్నారన్నా సమాచారంతో భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో మావోయిస్టులు తారసపడటంతో కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. మృతిచెందిన మావోయిస్టుల డెడ్ బాడీలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్ కౌంటర్ ను బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ స్వీకరించారు.

# కేంద్రం నిధుల వినియోగంలో జాప్యం..!?



- పంచాయితీ తీర్మానాలకు "పర్సంటేజీ"ల లింకు
- 4 నెలల క్రితం మంజూరైన రూ 61.39 లక్షలు
- కలెక్టర్ దృష్టి సారిస్తేనే అభివృద్ధి పనులకు మార్గం సుగమం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 26:**
మండలంలోని మొత్తం 24 గ్రామ పంచాయతీల్లో మారుమూల పల్లెలు పలు సమస్యలతో సతమతవుతున్నాయి. చాలా గ్రామాల్లో పథకాలు అమలు జరుగుతున్నా కానీ పారిశుధ్యం, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదు. పథకాలపై పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడం కూడా ఇందుకు ఓ ప్రధాన కారణం. పథకాల నిర్మాణ సమయాల్లోనూ సంబంధిత శాఖల అధికారులు, ఇంజనీర్ల నిర్లక్ష్యం కూడా మరో కారణం. ఇప్పటికీ పల్లెల్లో జనావాసాల మధ్య సైడ్ డ్రైన్లలో మురికి నీరు నిల్వ ఉండటం, కొన్నిచోట్ల అసలు సైడ్ డ్రైన్లు లేకపోవడం, మరికొన్ని చోట్ల అంతర్గత రహదారు అస్తవ్యస్తంగా తయారు కావడం దర్శనమిస్తుంటాయి. కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేస్తూ పల్లెల్లో పనులు చేస్తున్నా కానీ సమస్యలు మాత్రం అలాగే ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీల్లో ఉన్న నిధులను ఖర్చు చేస్తూ పనులు చేసేందుకు కూడా నిర్లక్ష్యం జరగటం బాధాకరం. మండలంలోని పలు గ్రామాల్లో చిన్న చిన్న సమస్యల పరిష్కారం కోసం స్థానిక అధికారులు 202021 సంవత్సరంలో 15వ ఆర్థిక సంఘం నిధుల కోసం ప్రతిపాదనలు పంపించారు. ఇందులో భాగంగా కేంద్ర నుంచి మండలానికి సుమారు 61.39 లక్షల రూపాయల నిధులు గత 5 నెలల క్రితం మంజూరు అయ్యాయి. ఈ నిధులతో గ్రామాల్లో అసంపూర్తిగా మిగిలిన రహదారులు, సైడ్ డ్రైన్ల నిర్మాణాలు, తాగునీటి పైపుల మరమ్మత్తులతో పాటు పాఠశాలలు, అంగనవాడి కేంద్రాలకు ప్రహరీల నిర్మాణాలు, పాఠశాలల్లో బాలికల కోసం ప్రత్యేకంగా మరుగుదొడ్ల నిర్మాణాలు వంటి చిన్న తరహా పనులు చేయాల్సి ఉంది. 15వ ఆర్థిక సంఘం నిధులు మొత్తం 61.39 లక్షల్లో మండల పరిషత్ కు 48.39 లక్షలు, జిల్లా పరిషత్ కు 13 లక్షలు కేటాయించడం జరిగింది. మండల పరిషత్ నిధులను బేతాళపాడు గ్రామ పంచాయతీలో 3 పనులకు గాను 4 లక్షలు, గుండెపుడి పంచాయతీలో 2 పనులకు గాను 2.30 లక్షలు, జూలూరుపాడు పంచాయతీలో 3 పనులకు గాను 60 వేలు, కాకర్ల గ్రామ పంచాయతీలో 5 పనులకు గాను 8.5 లక్షలు, కరివారిగూడెం గ్రామంలో ఒక పనికి గాను 1. 60 లక్షలు, కొమ్ముగూడెం గ్రామంలో ఒక పనికి గాను 1.64 లక్షలు, కొత్తూరు గ్రామంలో ఒక పనికి గాను 82వేలు, మాచినేనిపేట గ్రామంలో 2 పనులకు గాను 2. 40 లక్షలు, మాచినేనిపేట తండాలో 4పనులకు గాను 8.35 లక్షలు, నల్లబండబోడు గ్రామంలో ఒక పనికి గాను 1.64 లక్షలు, పడమట నర్సాపురం గ్రామంలో 3 పనులకు గాను 4.70 లక్షలు, పాపకొల్లు గ్రామంలో 3 పనులకు గాను 3. 60 లక్షలు, సూరారం గ్రామంలో 2 పనులకు గాను 5 లక్షలు, వెంగన్నపాలెం గ్రామంలో 2 పనులకు గాను 3.24 లక్షలు మొత్తం 48.39 లక్షలు కేటాయింపు జరిగింది. వీటితోపాటు జిల్లా పరిషత్ కు మంజూరైన నిధులను వినోబానగర్ గ్రామ పంచాయతీకి 2 లక్షలు, అనంతారం గ్రామ పంచాయతీకి 2 లక్షలు, బేతాళపాడు గ్రామ పంచాయతీకి 9 లక్షలు మొత్తం 13 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయి. అభివృద్ధి నిధులను సకాలంలో వినియోగించడంలో తీవ్ర జాప్యం జరుగుతుందనే ఆరోపణలు తలెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం పనులు చేపట్టేందుకు తీర్మానాలు చేయాల్సి ఉంటుంది. తీర్మానాల విషయంలో కొన్ని గ్రామాల్లో పనులు చేసేందుకు "పర్సంటేజీ"ల విషయం అడ్డంకిగా మారుతుందనే విషయం చర్చనీయాంశంగా మారుతోంది. ఆర్థిక సంవత్సరం మార్చి నెల సమయం సమీపించినా 15వ ఆర్థిక సంఘం నిధులు వినియోగించి అభివృద్ధి పనులు చేయడంలో మాత్రం యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. అభివృద్ధి నిధుల వినియోగంలో జాప్యంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి తక్షణ చర్యలు తీసుకుంటేనే అభివృద్ధి పనుల ప్రారంభానికి మార్గం సుగమం అవుతుందని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులు శ్రద్ధ చూపాలి

**జన్నారం రైతువేదిక భవనంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహ న సదస్సు.**

**వైరా డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు టీ.కరుణ శ్రీ.**

**ప్రకృతి వ్యవసాయంలో జీవామృతం కీలక పాత్ర.**

**కె.వి.కె శాస్త్రవేత్త ఫణి శ్రీ.**




ఏన్కూరు, ఫిబ్రవరి 26, ప్రభాత వార్త : ప్రకృతి వ్యవసాయంపై రైతులు శ్రద్ధ చూపాలని..అధిక రసాయనిక ఎరువు లు వాడకం వలన భూమి నిస్సారంగా తయారై పంట దిగుబడి తగ్గిపోతుం దని వైరా డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు టీ.కరుణ శ్రీ సూచిం చారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు మండల పరిధిలోని జన్నారం గ్రామంలోని రైతు వేదిక భవనము నందు రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అ వగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వైరా డివిజన్ వ్యవసా య సహాయ సంచాలకులు టీ.కరుణ శ్రీ మాట్లాడుతూ..ప్రకృతి వ్యవసాయం తో భూమికీ జీవ శక్తి పెరుగుతుందని ఆమె అన్నారు.నీటి నిలువ..మట్టి నా ణ్యత మెరుగు పడుతుందని ఆమె అన్నారు.సేంద్రియ వ్యవసాయానికి జీవ ఎరువులను వాడాలని రైతులకు ఆమె సూచించారు.రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి సహజ పద్ధతులను అనుసరించడం వలన సాగు ఖ ర్చు తగ్గి..స్థిరమైన దిగుబడులను సాధించవచ్చు అని తెలిపారు.నేల ఆరోగ్య ము మెరుగుపడటం వల్ల దీర్ఘకాలంలో భూమి సారవంతంగా మారుతుందని పేర్కొన్నారు.భవిష్యత్తు తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే..ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలని ఆమె అన్నారు.గత 60సంవత్సరాలుగా చేస్తున్న ర సాయన వ్యవసాయంతో భూసారం దెబ్బతిన్నది అన్నారు.నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం..పంట ఆరోగ్యమే మన ఆరోగ్యమని ఆమె అన్నారు.ప్రకృతి వ్యవసాయంతో రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఆమె అన్నారు. ప్రకృతి వ్యవసాయం..సాగువలన రైతులకి..భూమికి..పర్యావరణానికి..ప్రధా న పంట వినియోగదారునికి కలిగించే ప్రయోజనాలను ఆమె వివరించారు.వి విధ రకాల విత్తనాలను వేయడం ద్వారా..ఎకరానికి వచ్చే పంటదిగుబడిపై రై తులకు ఆమె అవగాహన కల్పించారు.సహజ సిద్ధ పద్ధతులతో భూసారంపెం చడం..చీడ పీడల నివారణ పై ఎలాంటి పెట్టుబడి లేకుండా పలుపద్ధతుల గు రించి రైతులకు ఆమె వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో జీవామృతం కీలక పాత్ర. కె.వి.కె.శాస్త్రవేత్త ఫణి శ్రీ.ప్రకృతి వ్యవసాయంలో జీవామృతం కీలక పాత్ర పోషిస్తుందని..ఈ ఎరువు పూర్తిగా సహజమైనదని ఇంట్లోనే సులభంగా తయారు చేసుకోవచ్చని కె.వి.కె శాస్త్రవేత్త ఫణి శ్రీ అన్నారు.ఆవు మూత్రం..జీవామృతం..ఘనజీవామృతం.. నీమాస్త్రం..బ్రహ్మాస్త్రం వంటి జీవన ఎరువుల తయారీ విధానము రైతులకు ఆమె వివరించారు. రైతాంగానికి శాస్త్రవేత్తల సలహాలు..ఈ విపరీత పరిణా మాల నుంచి భూమి యొక్క ఆరోగ్యాన్ని సంరక్షి ంచేందుకు..రైతు వ్యవసాయ ము లో పెట్టుబడిని తగ్గించుకుని.. సుస్థిరమైన వ్యవసాయాన్ని కొనసాగించేం దుకు ఈ జీవన ఎరువులు ఎంతో తోడుపడుతున్నాయని ఆమె అన్నారు.దే శీ ఆవుపేడ.. గోమూత్రం ఉపయోగించి జీవామృతం అనే సేంద్రియ ఎరువును తయారు చేసుకోవాలని ఈ సహజ ఎరువు నేల సారవంతవాన్ని పెంచి..పం టలకు మెరుగైన పోషణను అందిస్తుందని ఆమె అన్నారు.ప్రకృతి వ్యవసా యం అంటే రసాయన ఎరువులు..పురుగుమందులను అసలు ఉపయోగిం చని వ్యవసాయ పద్ధతిని ఆమె అన్నారు.పొలములో విత్తనం నాటడానికి ముందు నేలలో ఘన జీవామృతాన్ని కలపడం వల్ల భూమి సారవంతం గణ నీయంగా పెరుగుతుందని ఆమె అన్నారు.సహజ ఎరువుల ప్రయోజనాలలో నేల సారవంతం పెరగడం..పంట నాణ్యత మెరుగుపడటం..ఉత్పత్తి పెరగడ ము..ఖర్చు తగ్గడం..ఆరోగ్యానికి సురక్షి తంగా ఉండటం..భూమి సారవంతం దీర్ఘకాలంగా ఉండటం వంటివి ఉన్నాయని ఆమె అన్నారు.వ్యవసాయంలో రసాయన..ఎరువులు మరియు రసాయన మందులు వాడకం నానాటికి పె రుగుతుంది.దీని ప్రభావం వల్ల భూమిలోని సూక్ష్మజీవుల సంఖ్య తగ్గడమే కాకుండా..భూమి యొక్క ఆరోగ్య పరిస్థితి..నానాటికి క్షీ ణిస్తుందని ఆమె తె లిపారు.సేంద్రియ ఎరువుల వాడకంతో పాటు..జీవన ఎరువుల వాడకం ఎం తో ప్రాముఖ్యత సంతరించుకున్నదని ఆమె అన్నారు.అనంతరం రైతులకు భూసార పరీక్షల విశ్లేషణ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ.నరసింహారావు, వ్యవసాయ విస్తరణ అధికారులు నవ్య,కోసూరి కమలాకర్, రైతులు పాల్గొన్నారు.

## రైల్వే శాఖ తీరు ఆక్షేపనీయం

**పాత హద్దులకే పరిమితం కావాలి**

**సీపీఐ(ఎం)**

కారేపల్లి : ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



డోర్నకల్ భద్రాచలం రోడ్ రైలు మార్గంలో భూ సేకరణ విషయంలో రైల్వే శాఖ తీరు ఆక్షేపనీయంగా ఉందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు అన్నారు. డబ్లింగ్ లైన్ కోసం రైల్వే శాఖ పాత హద్దులకే పరిమితం కావాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వాసిత రైతులు గురువారం సింగరేణి తహసీల్దార్‌కు వినితిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు నాగేశ్వరరావు మాట్లాడుతూ నిర్వాసిత రైతులకు సమాచారం ఇవ్వకుండా రైల్వే లైన్ కోసం గతం హద్దులు కాదని, కొత్తహద్దులు వేయటం తగదన్నారు. సింగరేణి రెవిన్యూ గ్రామ పరిధి నాన్ ఏజన్సీలో ఉండటం,



రైల్వే లైన్ క్రింద భూములు కోల్పోతున్న రైతులు పేదవారు కావటంతో వారు అందోళన చెందుతున్నారన్నారు. నిర్వాసిత రైతులకు ఉన్నకొద్దిపాటి భూమి పోతే వేరే ప్రాంతంలో బహిరంగ మార్కెట్ రేట్ల ప్రకారం తిరిగి భూమి కొనుగోలు చేయటం కష్టమన్నారు. నిర్వాసిత రైతులకు పరిహారం విషయం తేల్చకుండా అదనంగా భూమిలో హద్దులు పెట్టటం మానుకోవాలని కోరారు. కలెక్టర్ జోక్యం చేసుకొని నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలని వినతిలో కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) సింగరేణి మండల కార్యదర్శి కే.నరేంద్ర, నిర్వాసిత రైతులు ముండ్ల ఏకాంబరం, పాసిని నాగేశ్వరరావు, తురక నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గర్భాశయ క్యాన్సర్ ను పూర్తిగా

# నిర్మూలించే దిశగా హెచ్ పీ వి వ్యాక్సిన్ ఎం తో ఉపయోగం

**కస్తూరిబా పాఠశాలలో హ్యూమన్ పాపిల్లోమా వైరస్ హెచ్.పీ.వి పై అవగా హన సదస్సు**

**ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భూక్యా రాములు**



ఏన్కూరు, ఫిబ్రవరి 26, ప్రభాత వార్త : గర్భాశయ క్యాన్సర్ ను పూర్తిగా నిర్మూలించే దిశగా ప్రయాణించడానికి హెచ్. పీ.వి వ్యాక్సిన్ ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రభుత్వ ప్రాథమిక ఆరో గ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భూక్యా రాములు అన్నారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో హ్యూమన్ పాపి ల్లోమా వైరస్( హెచ్.పీ.వి) వ్యాక్సిన్ పై విద్యార్థినిలకు డాక్టర్ భూక్యా రాము లు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా భూక్యా రాములు మాట్లాడుతూ..పిల్లలకు హ్యూమన్ పాపిల్లోమా వైరస్(హెచ్.పీ.వి) గార్డాసిల్ 4 హెచ్.పీ.వి 16,18,6,11క్వాడెవలెంట్ వ్యాక్సిన్ 14 నుండి15సంవత్సరాల వయస్సులో తీసుకోవడం వలన క్యాన్సర్ కు ముందస్తురక్షణ కల్పించడమే..కాకుండా రోగ నిరోధక శక్తి కూడా బలంగా ఉంటుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా హ్యూమన్ పాపిల్లోమా వైరస్ హెచ్.పీ.వి వ్యాక్సిన్ అనేది 14 నుండి15 సంవత్సరాల మధ్య వయసు గల బాలికలు ఈ టీకాను తీసుకో వడం ద్వారా గర్భాశయ సర్వేకల్ క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని 85 నుండి90 శాతం సర్వైకల్ క్యాన్సర్ రాకుండా కాపాడుకోవచ్చని ఆయన అన్నారు. ఈ వ్యాక్సిన్ ప్రైవేట్ లో వేయించుకుంటే దాదాపుగా 4000 రూపాయలు నుండి 5000 రూపాయలు వరకు ఖర్చు అవుతుందని..ఈ వ్యాక్సిన్ సింగిల్ డోసు కూడా వైద్యుల పర్యవేక్షణలో వేయడం జరుగుతుందని ఆయన అన్నారు.ప్ర భుత్వం 2026 నుండి ఈవ్యాక్సిన్ ఉచితంగా అం దు బా టు లో కి తీసుకువచ్చి నట్లు ఆయన అన్నారు. హ్యూమన్ పాపిల్లోమా వైరస్(హెచ్.పీ.వి)టీకా ఎం తో ప్రధానమైన ప్రజారోగ్య వ్యవస్థ చొరవ తీసుకోవటం. .అలాగే ప్రపంచ వ్యా ప్తంగా గర్భాశయ క్యాన్సర్ అనేది మహిళల్లో రెండోస్థానంలో ఉందని..కానీ స రైన వయస్సులో హెచ్.పీ.వి టీకా తీసుకోవడం ద్వారా దాదాపు 90శాతంవర కు నివారించుకోవచ్చని ఆయన తెలిపారు.అందువల్ల తల్లిదండ్రులు..ఉపా ధ్యాయులు..ఆరోగ్య సిబ్బంది.. ఎంపిహెచ్‌పిలు కలిసి కౌమార దశలో ఉన్న బాలికలకు హెచ్.పీ.వి వ్యాక్సిన్ ను ప్రోత్సహించడం అత్యంత అవసరం అని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పీ.హెచ్.ఎన్ పుణ్యవతి, పాఠశాలప్ర ధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ఏ.ఎన్.ఎం రమణ మరియు ఆశవర్కర్స్ పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవాలి బోడ మంగ్యాజి నాయక్**

**తోటి మిత్రులకు పిలుపు**

కామేపల్లి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:



స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి ఆదుకున్నారు. ఆపదలో మిత్రు ల కుటుంబాలుంటే మానవతా దృక్పథం తో ఆదుకోవాలని బోడ మంగ్యాజి నాయ క్ పిలుపునిచ్చారు.వివరాల్లోకి వెళ్తే....గార్ల మండలం కొత్త తండాకు చెందిన చిన్ననాటి స్నేహితుడు,పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న ధారావత్ భద్రు ఇటీవల అనారోగ్యంతో మృతి చెం దడం జరిగింది.గురువారం నిర్వహించిన ఆయన దశదినకర్మకు వెళ్లి వారి కుటుం బానికి ఆర్థిక సాయం అందించడం జ రిగిందని బోడ మంగ్యాజి నాయక్ తెలిపా రు.ధారావత్ భద్రు 20 సంవత్సరాల క్రితం సర్పంచ్ గా ఎన్నికై ప్రజలకు సేవలు అందించారు.ప్రజా సమస్యలపై కొత్తగూ డెం వెళుతూ రోడ్డు ప్రమాదంలో గాయప డి మతిస్థిమితం కోల్పోయారని తెలిపారు.అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు.మృతుని భార్య,ఇరువు రు కుమారులు కలరు.వారి ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడం తో బాల్య స్నేహితులు అందరూ కలిసి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చారు.స్నేహితులందరూ కలిసి తమకు తోచినంత ఆర్థిక సహాయముగా సేకరిం చి 14 వేల రూపాయలను మృతుని కు టుంబానికి అందించారు.ఈ కార్యక్రమం లో సామ్య,మాజీ సర్పంచ్ నరసింహ నాయక్,బోడ మంగ్యాజి నాయక్.శ్రీనివాస్, బావ్ సింగ్,.రమేష్,లస్కర్ తదితరులు పాల్గొన్నారు.